విలేఖరులు
కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394 సంప్రదించగలరు
ఎడిటర్
చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665
గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 263 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | మంగళవారం 29 - 10 - 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00
GUNTUR | VOL-01 | ISSUE - 263 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 29 TUESDAY SEPTEMBER 2024 | PAGES : 8 | Rs :2-00

# సి-295 తయారీ కేంద్రాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ : గుజరాత్‌లోని వడోదరలో సి-295 ట్రాన్స్‌పోర్ట్ ఎయిర్‌క్రాఫ్ట్ తయారీ కేంద్రాన్ని ప్రధాని మోదీ, స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్‌తో కలిసి ప్రారంభించారు.టాటాల భాగస్వామ్యంతో ఎయిర్‌బస్ సంస్థ దీనిని నెలకొల్పింది. ఐరోపాకు చెందిన ఈ సంస్థ బయటి దేశాల్లో ఇటువంటి ఎయిర్‌క్రాఫ్ట్‌లను తయారుచేయడం ఇదే తొలిసారి. స్పెయిన్‌లో తయారైన ఈ రకానికి చెందిన కొన్ని విమానాలు గతేడాది నుంచే భారత్‌కు చేరుకోవడం మొదలైంది. ఈసందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఈ ప్లాంట్ 'మేకిన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్' మిషన్‌ను బలోపేతం చేస్తుందని అన్నారు. భారత్-స్పెయిన్ భాగస్వామ్యాన్ని పెడ్రో సాంచెజ్‌తో కలిసి సరికొత్త మార్గంలో తీసుకెళుతున్నామని వెల్లడించారు. "ఇటీవల భారత్ ముద్దు బిడ్డ రతన్ టాటాను కోల్పోయింది. ఆయన జీవించి ఉంటే.. నేడు ఇక్కడ మన మధ్యే ఉండేవారు. ఎక్కడ ఉన్నా ఆయన దీనిని చూసి సంతోషిస్తారు" అని మోదీ నివాళి అర్పించారు.స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్ మాట్లాడుతూ ఎయిర్‌బస్, టాటాల భాగస్వామ్యం భారత వైమానిక రంగ పురోగతికి బాటలు వేస్తుందన్నారు. ఇతర ఐరోపా దేశాలు భారత్‌కు వచ్చేందుకు ఇది ద్వారాలు తెరిచిందని పేర్కొన్నారు.



రెండేళ్ల తర్వాత ప్రధాని డేట్లను రిజర్వ్ చేయండి..

ఈ సందర్భంగా టాటా సన్స్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ మాట్లాడుతూ.. నేటినుంచి కచ్చితంగా రెండేళ్లలో తొలి విమానం డెలివరీ చేస్తామని ప్రధానికి హామీ ఇచ్చారు. ఆ రోజు మళ్లీ ప్రధాని ఇక్కడికి వచ్చి దానిని ఆవిష్కరించేందుకు వీలుగా తేదీని రిజర్వ్ చేసేలా పీఎంవోను కలిసి పనిచేస్తామ న్నారు. టాటా గ్రూప్‌నకు చెందిన 200 మంది ఇంజినీర్లు ఇప్పటికే స్పెయిన్‌లో శిక్షణ పొందుతున్నారన్నారు. తాము 40ఎస్ఎంఈలతో కలిసి పనిచేస్తున్నట్లు వెల్లడించారు. ఈ ప్రాజెక్టు కోసం 2012 నుంచే దివంగత రతన్ టాటా కృషి చేసినట్లు చెప్పారు. ఎయిర్ బస్ సంస్థతో స్నేహ సంబంధాలు నడిపి ఈ భాగస్వామ్యానికి పునాది వేశారన్నారు. ఈ కార్యక్రమానికి ముందు మోదీ, పెడ్రో సాంచెజ్ వడోదరాలో రోడ్‌షో నిర్వహించారు. ఈ కార్యక్రమంపై రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఎక్స్‌లో స్పందిస్తూ అక్టోబర్ 28 భారత వైమానిక రంగంలో ప్రత్యేకమైన రోజుగా అభివర్ణించారు. దీని ప్రారంభోత్సవంలో ఆయన కూడా పాల్గొన్నారు.భారత్‌కు 56 సి-295 విమానాల సరఫరాకు 2021 సెప్టెంబరులో రూ.21,935 కోట్లకు ఒప్పందం కుదిరింది. ఇందులో 16 విమానాలు స్పెయిన్‌లోని ఎయిర్‌బస్ సంస్థ కర్మాగారం నుంచి అందుతాయి. మిగతావి వడోదర యూనిట్‌లో సిద్ధమవుతాయి. కాలం చెల్లిన ఆవ్రో-748 విమానాల స్థానంలో భారత వాయుసేన వీటిని ప్రవేశపెట్టనుంది. సి-295కు సంబంధించిన విడిభాగాల ఉత్పత్తి హైదరాబాద్‌లోని 'మెయిన్ కన్‌స్టిట్యూయెంట్ అసెంబ్లీ'లో ఇప్పటికే ప్రారంభమైంది.

**సి-295 విమానాల ప్రత్యేకతలు..**

- ఈ విమానాల్లో 40-45 మంది పారాట్రూపర్లు లేదా 70 మంది పౌరులు ప్రయాణించొచ్చు.
- 5-10 టన్నుల వస్తువులను రవాణా చేసే సామర్థ్యంతో వీటిని రూపొందిస్తున్నారు.
- భారత్ ఎలక్ట్రానిక్స్, భారత్ డైనమిక్స్ లిమిటెడ్ అభివృద్ధి చేసిన ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ సూట్‌లు 56 విమానాల్లో అమరుస్తున్నారు.
- తక్కువ దూరం రన్‌వే సరిపోవడంతో పాటు, తాత్కాలికంగా అభివృద్ధి చేసిన ప్రాంతాల నుంచి కూడా టేకాఫ్ చేసే సామర్థ్యం వీటికి ఉంటుంది.
- ఈ విమానాల కోసం 13,400 డీటైల్ భాగాలు, 4600 సబ్ అసెంబ్లీస్, 7 ప్రధాన భాగాల అసెంబ్లింగ్‌ల ప్రక్రియ భారత్‌లోనే జరగనుంది.
- సరఫరా కోసం దేశీయంగా 125 ఎంఎస్ఎంఈలను టాటా గ్రూప్ గుర్తించింది.
- ఈ ప్రాజెక్ట్ వల్ల ప్రత్యక్షంగా 600 మంది అత్యున్నత నైపుణ్యాలు కలిగినవారికి ఉపాధి లభిస్తుంది. మరో 3000 మందికి పరోక్షంగా ఉద్యోగావకాశాలు, 3,000 మంది మధ్యశ్రేణి నైపుణ్యాలు కలిగినవారికి అవకాశాలు లభిస్తాయి.
- ఈ ప్రాజెక్టు కోసం స్పెయిన్‌లోని ఎయిర్‌బస్ కేంద్రంలో సుమారు 240 మంది ఇంజినీర్లు శిక్షణ పొందుతున్నారు.

## ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం.. నిధుల విడుదలకు ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు

అమరావతి: ఉచిత సిలిండర్ల పథకం రాయితీ నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గ్యాస్ కంపెనీలు, పౌరసర ఫరాలశాఖ తెరచిన ఖాతాలో ఈ నిధులు జమచేయను న్నారు.ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగం గా ఒక సిలిండర్ రాయితీ మొత్తం రూ.895 కోట్లు విడుదల చేసేందుకు ప్రభుత్వం అనుమతిచ్చి ంది. ఈ మేరకు పౌరసరఫరాల శాఖ ఎక్స్ అఫిషియో కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు.ఈ నెల 31న ఉచిత సిలిం డర్లను ప్రభుత్వం లబ్ధిదారులకు అందజేయనుంది. మొత్తం మూడు ఉచిత సిలిండర్లకు గానూ రూ.2, 684 కోట్ల వ్యయమవుతు ందని ప్రభు త్వం అంచనా వేసింది. ఉచిత సిలిం డర్ నిధులను డీబీటీ ద్వారా జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## ఆ తప్పు మేమూ చేయాల్సి వస్తుంది మరి.. కాంగ్రెస్‌కు రౌత్ హెచ్చరిక

ముంబయి: సోలాపూర్ సౌత్ అసెంబ్లీ స్థానం నుంచి కాంగ్రెస్ తన అభ్యర్థిని ప్రకటించడంపై పై శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్ మండిపడారు. "మేము ఇప్పటికే అభ్యర్థిని(అమర్ పాటిల్) ప్రకటించిన సోలాపూర్ సౌత్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి (దిలీప్ మానే) బరిలోకి దిగుతున్నట్లుగా ఆ పార్టీ ప్రకటించింది.కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాలో ఈ విధంగా ఉండటం బహుశా టైపింగ్ పొరబాటని అనుకుంటున్నాను. మా వైపు నుంచి కూడా అలా జరిగే అవకాశం ఉండొచ్చు" కాని పక్షంలో ఆ తప్పు మేమూ చేయాల్సి వస్తుంది.. ఇటువంటి చర్యల వల్ల మహా వికాస్ అఘాడి లో సమస్యలు వచ్చే ప్రమాదముంది" అని ఆయన హెచ్చరిం చారు.సీటు షేరింగ్‌లో భాగంగా శివసేన (యూబీటీ) పోటీ చేయాలని నిర్ణయించుకున్న మిరాజ్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి స్థానిక కాంగ్రెస్



నాయకులు పోటీ చేసేందుకు ఆసక్తిగా ఉన్నారని సమాచారం వచ్చిందని..మిత్రపక్షాలకు వ్యతిరేకంగా చేస్తున్న ఈ ఆలోచనలు సరైనవి కాదని అన్నారు.కాగా సోలాపూర్ సౌత్ స్థానంలో పోటీ చేయాలని పార్టీ హైకమాండ్ నిర్ణయించి నట్లుగా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు నానా పటోలే తెలిపారు. ఈ విషయంపై రాష్ట్ర స్థాయిలో వ్యాఖ్యాని ంచలేమని.. సంజయ్ రౌత్ కూటమి నేతలతో చర్చించాలని సూచిస్తున్నట్లుగా పేర్కొన్నారు. కాంగ్రెస్, ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన (యూబీటీ), కాంగ్రెస్ ఎన్సీపీ (ఎస్పీ) ప్రతిపక్ష మహా వికాస్ అఘాడిలో కూటమి సభ్యులుగా పోటీ చేస్తున్నాయి.. రేపటితో నామినేషన్ల దాఖలు అంశం ముగుస్తుంది. నవంబర్ 20న జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు 200కు పైగా స్థానాల్లో ప్రతిపక్ష ఎంవీఏ అభ్యర్థులను ప్రకటించింది. కాగా శివసేన (యూబీటీ), కాంగ్రెస్‌ల మధ్య కొన్ని సీట్ల విషయంలో ప్రతిష్టంభన నెలకొంది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు నవంబర్ 20న ఒకే దశలో పోలింగ్ జరగనుండగా.. నవంబర్ 23న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు ఎన్నికల కమిషన్ వెల్లడించింది. అయితే శివసేన, ఎన్సీపీ చీలిక తర్వాత జరుగుతున్న తొలి అసెంబ్లీ ఎన్నికలు కావడంతో దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.

## వెంకటరెడ్డి కేసు.. ఏపీఎండీసీ కార్యాలయంలో ఏసీబీ అధికారుల తనిఖీలు



విజయవాడ: ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎండీసీ) కార్యాలయంలో ఏసీబీ అధికా రులు తనిఖీలు చేపట్టారు. మైనింగ్ శాఖ మాజీ డైరెక్టర్ వెంకటరెడ్డి కేసు విషయంలో ఏసీబీ అధికారులు ఈ సోదాలు చేస్తున్నారు. ఇసుక టెండర్ల విషయంలో జరిగిన అవకతకవల్లో వెంకటరెడ్డి అరెస్టు అయిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన విజయవాడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఇటీవల వెంకటరెడ్డిని కస్టడీకి తీసుకొన్న ఏసీబీ అధికారులు.. పలు కీలక అంశాలపై విచారించారు. ఆయన ఇచ్చిన సమాచారం ఆధారంగా సోమవారం ఉదయం నుంచి ఏపీఎండీసీ కార్యాలయంలో తనిఖీలు చేపట్టారు. సోదాలకు సంబంధించి ఏసీబీ అధికారులు అధికారికంగా స్పందించాల్సి ఉంది.

## కాలుష్యంపై పోరాటానికి.. 10 వేల మంది వాలంటీర్లు



దిల్లీ: చలికాలం వస్తుందంటే చాలు దేశ రాజధాని దిలీలో గాలి నాణ్యత పడిపోతూ ఉంటుంది. ఈ నేపథ్యంలో కాలుష్య నియంత్రణకు 10వేలమంది సివిల్ డిఫెన్స్ వాలంటీర్లను మోహరిస్తామని ముఖ్యమంత్రి ఆతిశీ వెల్లడించారు. మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ దిల్లీ , దిల్లీ కాలుష్య నియంత్రణ కమిటీ , రవాణా విభాగం బృందాలతో పాటు వీరి సేవలు ఉపయోగించుకుంటా మని తెలిపారు. వచ్చేవారం నుంచి వీరి నమోదు ప్రక్రియ ప్రారంభం అవుతుందని, రానున్న నాలుగు నెలలు వీరు విధుల్లో ఉంటారన్నారు. బస్ మార్షల్స్‌గా పనిచేసిన ఈ వాల ంటీర్లను గత ఏడాది నవంబర్‌లో తొలగిం చారు. వాయునాణ్యత తగ్గు తున్న వేళ కాలుష్యం కట్టడికి నాలుగు నెలల పాటు వీరికి వివిధ పనులు అప్పగించాలని ఇటీవల జరిగిన దిల్లీ విపత్తు ప్రతిస్పందన సంస్థ సమావే శంలో నిర్ణయం తీసుకున్నారు. ఆ నేపథ్యంలో ఆతిశీ ప్రకటన చేశారు. 2015లో మహిళల భద్రత కోసం ప్రభుత్వ బస్సుల్లో బస్ మార్షల్ పథకాన్ని ప్రారంభించారు. అయితే 2023లో వారి మోహరింపునకు సంబంధించి అభ్యంతరాలు వ్యక్తమ య్యాయి. వారు ప్రకృతి విపత్తు సమ యంలో మాత్రమే సేవలు అందిం చాలని, ట్రాన్స్‌పోర్టు విభాగంలో పనిచేయకూడదని రెవెన్యూ, ఫైనాన్స్ విభాగాలు వాదించాయి. ఈ క్రమంలోనే గత నవంబర్‌లో వారిని విధుల నుంచి తొలగించారు.

## విజయ్ పొలిటికల్ ఎంట్రీ.. పవన్‌కల్యాణ్ పోస్ట్



అమరావతి: కోలీవుడ్ నటుడు విజయ్ పొలిటికల్ ఎంట్రీపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ స్పందించారు. అభినందనలు తెలుపుతూ తాజాగా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు."ఎంతోమంది సాధువులు, సిద్ధులకు నెలవైన తమిళనాడులో రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన నటుడు విజయ్‌కు నా హృదయపూర్వక అభినందనలు" అని పేర్కొన్నారు. ప్రస్తుతం ఇది నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తోంది.ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో విజయ్ ఇటీవల రాజకీయాల్లోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. ఈ మేరకు తమిళగ వెట్రి కళగం పార్టీని స్థాపించారు. ఆదివారం ఈ పార్టీ తొలి మహానాడు జరిగింది. తన పొలిటికల్ ఎంట్రీని ఉద్దేశించి ఆయన సుదీర్ఘంగా ప్రసంగించారు. "ద్రవిడ, తమిళ జాతీయవాద సిద్ధాంతాలను అనుసరిస్తాం. తమిళనాడు గడ్డకు ఇవి రెండు కళ్లులాంటివి. లౌకిక, సామాజిక న్యాయ సిద్ధాంతాలే మా భావజాలం. వాటి ఆధారంగానే పని చేస్తాం. రాజకీయాల్లో ఫెయిల్యూర్స్, సక్సెస్ స్టోరీలు చదివాక.. నేను నా కెరీర్‌ని పీక్‌లో వదిలేసి మీ అందరిపై అచంచలమైన విశ్వాసాన్ని ఉంచి మీ విజయ్‌గాఇక్కడ నిలబడ్డా."అని అన్నారు.

## బాలినేనికి ఏపీ హైకోర్టులో ఎదురుదెబ్బ..! ఆ పిల్ డిస్మిస్..

అమరావతి: ఏపీలో జనసేన నేత, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డికి ఇవాళ హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఒంగోలులో ఎన్నికల అక్రమాల విషయంలో ఈసీ నిర్ణయాలను సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించిన బాలినేనిని చుక్కెదురైంది.ఈ మేరకు బాలినేని దాఖలు చేసిన పిటిషన్ ను హైకోర్టు ఇవాళ తోసిపుచ్చింది. గత సార్వత్రిక ఎన్నికల్లో ఒంగోలులో పలు అక్రమాలు చోటు చేసుకున్నట్లు బాలినేని ఆరోపిస్తున్నారు. దీనిపై ఈసీ విచారణ కొనసాగుతోంది.గత అసెంబ్లీ ఎన్నికల్లో ఒంగోలు నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన బాలినేని శ్రీనివాసరెడ్డి దారుణంగా ఓటమిపాలయ్యారు. ఆ తర్వాత తన ఓటమికి ఈవీఎంలలో అక్రమాలే కారణమని ఆరోపిస్తూ ఆయన ఈసీకి ఫిర్యాదు చేశారు. ఈ ఎన్నికల్లో ఒంగోలులోని 12 పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ఈవీఎంలలో అక్రమాలు జరిగాయని ఆయన ఆరోపించారు. వీటిలో అక్రమాల నిర్ధారణకు ఈసీ చేసిన పరిశీలనను తప్పుబడుతూ ఆయన హైకోర్టును ఆశ్రయించారు.దీనిపై గతంలోనే విచారణ పూర్తి చేసిన



హైకోర్టు తీర్పును మాత్రం రిజర్వు చేసింది. ఇవాళ బాలినేని పిటిషన్ ను కొట్టేస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చింది. దీంతో ఈవీఎంల అక్రమాల విషయంలో ఈసీ వద్దే తేల్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒంగోలులో ఈవీఎం అక్రమాలపై మాక్ పోలింగ్ నిర్వహించిన ఈసీ.. అక్రమాలు గుర్తించలేదు. దీంతో ఈసీ తీసుకునే ఫైనల్ నిర్ణయం ఇప్పుడు కీలకంగా మారింది. అయితే గతంలో ఈ కేసు వేసినప్పుడు వైసీపీలో ఉన్న బాలినేని.. ఆ తర్వాత జనసేన తీర్థం పుచ్చుకున్నారు.

## అప్పుడు మదర్ థెరెసా మా ఇంటికొచ్చి.. ఎమోషనల్ స్టోరీ పంచుకున్న ప్రియాంక

వయనాడ్: కేరళలోని వయనాడ్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ వాద్రాఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ మానవతా మూర్తి మదర్ థెరెసాతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు."మా నాన్న రాజీవ్ గాంధీ హత్య జరిగిన కొద్ది రోజులకు మదర్ థెరెసా మమ్మల్ని పలకరించడానికి ఇంటికి వచ్చారు. అప్పుడు నాకు 19ఏళ్లు. ఆమె వచ్చిన సమయంలో జ్వరం తో బాధపడుతున్నాను. అమ్మను పలకరించిన అనంతరం థెరెసా నా దగ్గరికి వచ్చి తలపై చేయి పెట్టి ఆశీర్వదించారు. నిరుపేదల కోసం పని చేయాలని నన్ను ఆహ్వానించారు. దాదాపు 6 సంవత్సరాల తర్వాత నేను వారి సంస్థతో కలిసి పని చేయడానికి వెళ్లాను. అక్కడ ఉన్న సోదరీమణు లతో కలిసి బాత్రూంలు శుభ్రం చేయడం, వంట చేయడం వంటి పనులు చేశాను. అప్పుడే కష్టాల్లో ఉన్న వారికి సమాజం ఎలా చేయూతనందిస్తుందో తెలుసుకున్నాను. వారు పడే బాధలను కళ్లారా చూశాను. అదే విధంగా వయనాడ్‌లో కొండ చరియలు విరిగిపడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో మీరు ఒకరికొకరు ఏ విధంగా సహాయపడ్డారో చూశాను. కష్టాల్లో ఉన్న తోటి వారికి సహాయం చేయాలనే మదర్ థెరెసా మాటలను మీరు రుజువు చేశారు" అని ఆమె పేర్కొన్నారు.వయనాడ్ ప్రజల ప్రేమకు ఎప్పటికీ కృతజ్ఞతతో ఉంటానని ప్రియాంక గాంధీ అన్నారు. తాను నామినేషన్ వేయడానికి వచ్చినప్పుడు ఓ ఆర్మీ అధికారి తల్లి తనపై చూపిన అభిమానాన్ని ఎప్పటికీ మరచిపోలేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే పేదల సమస్యల గురించి ఆలోచిస్తుందని



అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ వ్యాపారవేత్తలైన తన స్నేహితులకు అనుకూలంగా పాలసీలు రూపొందిస్తున్నారని ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్ నుంచి పోటీ చేసిన రాహుల్‌గాంధీ.. సీపీఐ నాయకురాలు అన్నీరాజాపై 3.6 లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అదే సమయంలో ఆయన రాయబరేలి నుంచి కూడా గెలుపొందారు. చివరకు వయనాడ్‌కు రాజీనామా చేయడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఉపఎన్నికలో ప్రియాంకాగాంధీ కాంగ్రెస్ తరఫున పోటీకి దిగారు. కేరళలో పాలక్కాడ్, చెలక్కర అసెంబ్లీ స్థానాలతోపా టు వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నిక నవంబర్ 13న జరగ నుంది. నవంబర్ 23న ఫలితాలు వెల్లడి కానున్నాయి.

## తప్పులన్నీ మీరు చేసి.. కూటమి ప్రభుత్వంపై విమర్శలా?

### జగన్‌కు గొట్టిపాటి కౌంటర్



అమరావతి: వైకాపా అధినేత జగన్‌కి విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కౌంటర్ ఇచ్చారు. విద్యుత్ ఛార్జీల పెంపుపై మాట్లాడే కనీస అర్హత మీకు ఉందా?అని ప్రశ్నించారు. మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఏపీని అప్పగిస్తే వ్యక్తిగత స్వార్థంతో నాశనం చేసింది మీరు కాదా అని ధ్వజమెత్తారు. వైకాపా అసమర్థ పాలన, అస్మదీయులకు దోచిపెట్టింది వాస్తవం కాదా అని నిలదీశారు. పీపీఏలను రద్దు చేయడం, ఉత్పత్తిదారులను భయపెట్టడంతో కేంద్ర ప్రభుత్వం, విదేశీ బ్యాంకుల వద్ద రాష్ట్రం పరువు పోవడానికి మీరు కారణం కాదా జగన్.. అని ఆగ్రహం వ్యక్తం చేశారు."2022-23, 2023-24 సంవత్సరాలకు గాను ఇంధన సర్దుబాటు ఛార్జీలను ప్రజలపై మోపాలని డిస్కంలకు అనుమతి ఇచ్చింది మీరే కదా. తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజల రక్తం తాగారు. అలాంటి మీరు చంద్రబాబు పాలనను విమర్శించడమేంటి? మీరు చేసిన తప్పిదాలతోనే కదా అనవసరంగా హిందూజా పవర్‌కు రూ.1200 కోట్లు కట్టాల్సి వచ్చింది. వైకాపా హయాంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయి. పోలవరం పూర్తి చేస్తానన్నారు.. చేయలేదు. మూడు రాజధానులు నిర్మిస్తానని చెప్పి రాష్ట్రంలో అల్లకల్లోలం సృష్టించారు. తప్పులన్నీ మీరు చేసి.. కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడమేంటి?" అని ప్రశ్నించారు.

# ఎడిటోరియల్

## సువర్ణ వాకిలి

'చూశావా... ఏం తెచ్చానో' అన్నాడతను స్కూటర్ ఇంటి ముందు ఆపి. వెనుక ట్రాలీ వచ్చి ఆగింది. అన్నీ మొక్కలే. నర్సరీ నుంచి తాజాగా దిగినవి. 'అడిగావుగా.మల్లెతీగ తెచ్చాను'... 'ఇదిగో... నీకు ఇష్టమైన బంతి. కుండీలోనే ఎన్ని పూసేసిందో చూడు'... 'చిట్టి రోజాలు... రెక్క చామంతులు... ఈ మందారం కొమ్మలేసేంతగా పెరిగితే చాలా బాగుంటుంది'... వరుసగా చూపుతున్నాడు. ఎన్నాళ్ళుగానో అడుగుతోంది. ఇవాళ ఉదయాన్నే లేచి, చెప్పా పెట్టకుండా వెళ్లి తెచ్చాడు. సంతోషంగా, సంబరంగా, ప్రేమగా చూస్తోంది వాటన్నింటిని! 'నన్నూ తీసుకెళ్లుంటే బాగుండేదిగా'...'ఇంట్లోకి మొక్కలు వస్తున్నప్పుడు నువ్వు ఎదురు రావాలనీ'... ఆమె చేతిలో చాలా పూలున్న చిన్న కుండీని పెట్టి సెల్ఫీ దిగాడు. ఇద్దరూ హాయిగా నవ్వారు ఫొటోలో. 'దీని పేరు బెగోనియా అట. బాగుంది కదూ'...మరోచోట మరో ఇంటతను రెండు రోజులుగా ఇల్లు సర్దుతున్నాడు. భార్యను పిలిచి 'అనవసరమైన సామాను చాలా పేర్చిపెట్టావు చూడు' అని బుజ్జగించి పారవేయించాడు. మాసిన కర్టెన్లు తీసి, ఉతికిన కర్టెన్లు మార్చాడు. దుమ్ము పట్టిన లైట్లను తుడిచాడు. అన్నీ చక్కగా అమర్చి హాల్లో రెండు ర్యాకులను ఖాళీగా సంపాదించగలిగాడు. 'ఇప్పుడు ఏం చేద్దామని ఈ ర్యాకులను' అందామె. 'చెప్తా' అని సాయంత్రం పిల్లల్ని తీసుకొని ఆటో ఎక్కి పుస్తకాల షాపుకు చేరాడు.'పిల్లలూ... ఒక ర్యాకుకు సరిపడా పుస్తకాలు మీరు కొనుక్కోండి. ఒక ర్యాకుకు సరిపడా వేము కొనుక్కుంటాం'.... పెళ్లికి ముందు వారిద్దరూ పుస్తకాలు చదివేవారు. సంసారంలో పడి వదిలేశారు. 'ఇష్టమైన అలవాటు. తిరిగి మొదలెడదాం' అన్నాడు భార్యతో. అప్పటికే ఆమె పుస్తకాలు ఎంచి ఒకవైపు పెట్టేస్తోందిగా!ఇంకో నగరం. ఉదయపు ఎండ ఎక్కువగా లేదు. అలాగని తక్కువగా లేదు. మంచి గాలి వీస్తున్నందు వల్ల బాల్కనీలో ఎదురూ బొదురూ సమయం ఆహ్లాదంగా ఉంది. 'నీ ఫోను ఇవ్వు' అన్నాడామెతో భర్త. తీసుకుని స్విగ్గి, జొమాటో లాంటి యాప్స్ డిలీట్ చేశాడు. తన ఫోన్ ఆమెకు ఇచ్చాడు. 'ఫుడ్ డెలివరీ యాప్స్ తీసెయ్' అన్నాడు. తీసేసింది. 'ఇవాళ్టి నుంచి బయటి తిండి వద్దు. ఈ ఇంట్లోకి ఏది వచ్చినా ఇకపై హెల్దీదే వస్తుంది. నేను వారంలో మూడు బ్రేక్‌ఫాస్ట్‌లు, కనీసం రెండు డిన్నర్లు నువ్వు కిచెన్ లోకి రానవసరం లేకుండా చేయగలను. మిగిలింది నువ్వు చేయి. అసలు పొయ్యి ఎక్కవలసిన అవసరం లేని మంచి తిండి కూడా పిల్లలతో కూచుని డిజైన్ చేద్దాం. ఫేస్‌బుక్, యూట్యూబ్‌లకు వెచ్చించే సమయం మన ఉదరం కోసం వెచ్చిస్తే తెలిసి తెలిసీ ద్రోహం చేసుకోని వాళ్లం అవుతాం. మన తాత ముత్తాతలు వండుకోవడానికి తిండిలేక ఏడ్చేవాళ్ళు. మనకు అన్నీ ఉన్నా వండుకోవడానికి ఏడిస్తే ఎలా? పరుగు పెట్టి సంపాదించి పట్టెడు మెతుకులు తినలేని స్థితికి చేరితే సంతోషమా మనకు?'అబ్బో! ఆ ఇంటిలో సందడి వేరేగా ఉంది. కోడలు మాటిమాటికీ ఊరికి ఫోన్లు మాట్లాడుతూ ఉంది. టికెట్ల ఏర్పాటు చూస్తూ ఉంది. అంత వరకూ ఖాళీగా ఉన్న మూడో బెడ్‌రూమును సిద్ధం చేస్తూ ఉంది. కొడుకు ఉద్వేగంగా ఉన్నాడు. కలా నిజమా తేల్చుకోలేక ఉన్నాడు. సాకులు వెతుక్కున్నారు తనూ తన భార్య.లేనిపోని తప్పులు వెతికారు తనూ తన భార్య. మా జోలికి రావద్దని తేల్చి చెప్పారు ఇద్దరూ కలిసి. బాగానే ఉంది. హాయిగా ఉంది. కాని బాగానే ఉందా... హాయిగా ఉందా... తల్లితండ్రులు అడుగుపెట్టి నాలుగేళ్లు అవుతున్న ఈ ఇల్లు. వారి ఆశీర్వాదం తాకని ఇల్లు. వారి మాటలు వినపడని, వారి గదమాయింపులూ ఆత్మీయ హెచ్చరికలూ లేని ఇల్లు. పశ్చాత్తాపం పిల్లలకు మరో పుట్టుక ఇస్తుంది. ఈ పుట్టుక తల్లితండ్రులను కోరింది. మనవలు వెళ్లి రిసీవ్ చేసుకొని తీసుకువస్తే కొడుకూ కోడల్ని కన్నీటి కళ్లతో చూస్తూ లోపలికి అడుగు పెట్టారు తల్లితండ్రులు. విశేషం చూడండి. ఆ రోజు 'ధన్ తేరస్'.సాధారణంగా ధన్ తేరస్‌కి ఇంటికి బంగారం వస్తే మంచిది అనంటారు. కాని పై నాలుగు ఇళ్లలో బంగారం వంటి నిర్ణయాలు జరిగాయి. సిసలైన 'ధన్ తేరస్' అదే కావచ్చు.ధనం వల్ల ధన్యత రాదు. ధన్యత నొసగే జీవితం గడపడమే నిజమైన ధనం కలిగి ఉండటం. గాలినిచ్చే మంచి చెట్టు, పుష్టినిచ్చే తాజా ఆహారం, కష్టసుఖాలు పంచుకునే నిజమైన మిత్రులు, బుద్ధి వికాసాలు కలిగించి ఈర్ష్యా వైషమ్యం పోగొట్టే పుస్తకాలు, సదా అమ్మా నాన్నల సాంగత్యం, కుటుంబ సభ్యులంతా కలిసి భోం చేయగల సమయాలు, కనీస వ్యాయామం... ఇవి ఏ ఇంట ప్రతిరోజూ ఉంటాయో, అడుగు పెడతాయో, అంటిపెట్టుకుని ఉన్నాయన్న భరోసా కల్పిస్తాయో ఆ ఇల్లు సదా సమృద్ధితో అలరారుతుంది. అక్కడ అనివార్యంగా సంపద పోగవుతుంది. ఉత్తమమైన లోహం బంగారం. అది ఉత్తమమైన నివాసాన్నే ఎంచుకుంటుంది. శీతగాలులు ముమ్మరమయ్యే ముందు ఉల్లాస, ఉత్సాహాల కోసం దీపావళి. పనికి మనసొప్పని ఈ మందకొడి రోజులలో జీవనోపాధి దొరకకపోతే గనక జరుగుబాటుకు దాచిన ధన్‌తేరస్ పసిడి. పెద్దలు ఏం చేసినా ఆచితూచి, ఆలోచించి చేస్తారు. ధన్‌తేరస్‌కు తప్పక బంగారం, వెండి, వస్తువులు కొనదలుచుకుంటే కొనండి. కాని ప్రతి ఇల్లూ ఒక సువర్ణ వాకిలి కావాలంటే మాత్రం అహం, అసూయ, అజ్ఞానాలను చిమ్మి బయట పారబోయండి! 'వాడికేం... బంగారంలా బతికాడు' అంటారు. అలా బతికి అనిపించుకోండి! ధన త్రయోదశి శుభాకాంక్షలు. ప్రతి ఇంటా వికసిత కాంతులు కురియుగాక!

# పెన్షన్ ల పంపిణీలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు



రాయల్ జర్నలిజం (బాపట్ల) అక్టోబర్ 28 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న యన్. టి. అర్ భద్రత భరోసా పెన్షన్ లు పంపిణీలలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేదిలేదని బాపట్ల మున్సిపల్ కమీషనర్ జి.రఘునాథరెడ్డి అన్నారు. సోమవారం పెన్షన్ లు పంపిణీ చేయు సిబ్బంది తో పురపాలక సంఘ కౌన్సిల్ హాల్ నందు సచివాలయాలవారీగా సమీక్షించారు. పెన్షన్ పంపిణీ చేయు సిబ్బందిని కేటాయించబడిన లబ్ధిదారుల వివరాలు అడిగి తెలుసుకున్నారు నవంబర్ 1 వతేదీ తెల్లవారుజామునుండే లబ్ధిదారులకు పెన్షన్ ల పంపిణీ జరగాలన్నారు. ఎట్టి పరిస్థితులలోను పెన్షన్ల పంపిణీలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకొనడంలో వెనుకాడేదిలేదన్నారు. సచివాలయాల వారీగా నియమించిన నోడల్ అధికారులందరూ పెన్షన్ల పంపిణీ తీరును ఎప్పటికప్పుడు కార్యాలయమునకు తెలియ జేస్తూ పెన్షన్ల పంపిణీ వేగవంతంగా అయ్యేలాచూడాలని సూచించారు. ఈ సమావేశము నందు మునిసిపల్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, పట్టణ ప్రణాళిక అధికారి శ్రీ.మల్లికార్జున రావు, మునిసిపల్ మేనేజర్ పి. లక్ష్మయ్య, రెవెన్యూ ఆఫీసర్ షేక్. జబ్బార్, పురపాలక సంఘం సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# పోలీస్ అధికారులు సిబ్బంది ఆరోగ్యంపై దృష్టి సారించాలి



రాయల్ జర్నలిజం (బాపట్ల) అక్టోబర్ 28 : మనం దానం చేసే రక్తం మరొకరికి పునర్జన్మ నిస్తుందని అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ తెలిపారు. అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా సోమవారం బాపట్ల జిల్లా ఏఆర్ కార్యాలయ ఆవరణలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బంది వారి కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజల కొరకు పోలీస్ అధికారులు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినారు. దానితోపాటు "రక్తదాన" శిబిరాన్ని కూడా ఏర్పాటు చేసినారు. వీటిని అడిషనల్ ఎస్పీ విఠలేశ్వర్ ప్రారంభించారు. వైద్య శిబిరంలో చర్మవ్యాధుల నిపుణులు డాక్టర్ హక్, దంత వైద్య నిపుణులు అబ్రహం బ్లేస్సి, జనరల్ మెడిసిన్ లో నిపుణులు జాన్ పాల్, హృద్రోగ చికిత్స నిపుణులు శ్రీకాంత్, కంటి వైద్య నిపుణులు వెంకట్, ఇ.ఎన్.టి నిపుణులు ఫిరోజ్ అన్వర్ తదితరులు వారి సిబ్బంది పాల్గొన్నారు. వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పోలీసులు, పోలీస్ కుటుంబ సభ్యులు, ప్రజలు మొత్తం సుమారు 103 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. హౌబాపట్ల ఏరియా వైద్యశాల బ్లడ్ సెంటర్, రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బాపట్ల వారి సహకారంతో రక్తదాన శిబిరాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. సాధారణ ప్రజలు, విద్యార్థులు, పోలీసులు కలిపి మొత్తం సుమారు 50 మంది రక్తదానం చేశారు. ఈరోజు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన రక్తదాన శిబిరాలలో సుమారు 270 పైచిలుక మంది రక్తదానం చేశారు. అడిషనల్ ఎస్పీ స్వయంగా వైద్య పరీక్షలు చేయించుకొని, రక్తదానం చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని, యువకులను, ప్రజలను అభినందించి వారికి పండ్లు, జ్యూస్ అందించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా ఏఆర్ కార్యాలయ ఆవరణలో "వైద్య శిబిరం" "రక్తదాన" శిబిరం లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పై దృష్టి సారించాలన్నారు. బాపట్ల జిల్లాలో విధులు నిర్వహించే పోలీసులు వారి కుటుంబ సభ్యులు, జిల్లా ప్రజల కొరకు నిపుణులైన వైద్యులతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇతర ఉద్యోగాలతో పోలిస్తే పోలీసు ఉద్యోగం చాలా ఒత్తిడితో కూడుకుని ఉంటుందన్నారు. ఆరోగ్యంపై దృష్టి సారించడానికి హౌప్రత్యేకంగా సమయం కేటాయించే అవకాశం తక్కువగా ఉంటుందన్నారు. పోలీసులు తమ ఆరోగ్యం పై దృష్టి సారించాలని సూచించారు. అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని సమాజంలో శాంతిభద్రతలను పరిరక్షించేందుకు పోలీస్ లు చేసే కృషిని ప్రజలకు తెలిపేందుకు వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈరోజు ఏఆర్ కార్యాలయంలో నిర్వహించిన వైద్య శిబిరం, రక్తదాన శిబిరంలలో పోలీసులు, ప్రజలు విశేషంగా పాల్గొన్నారన్నారు. మనదేశంలో రక్త నిల్వలో తక్కు వగా ఉన్నాయి. మనం దానం చేసే ప్రతి రక్త బిందువు వేరొకరికి పునర్జన్మ నిస్తుందన్నారు. తరచు రక్తదానం చేయడం కూడా ఆరోగ్యానికి చాలా మంచిదని తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన రక్తదాన శిబిరాలలో సుమారు 270 మంది రక్తదానం చేశారన్నారు. ఈ కార్యక్రమ ంలో ఏఆర్ డిఎస్పి చంద్ర మోహన్, ఎస్బి సిఐ నారాయణ, అడ్మిన్ ఆర్.ఐ మౌలుద్దీన్, వెల్ఫేయిర్ ఆర్.ఐ శ్రీనివాస రెడ్డి, బాపట్ల పట్టణ సిఐ అహ్మద్ జానీ, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో హాండ్స్ ఆన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్




రాయల్ జర్నలిజం (బాపట్ల) అక్టోబర్ 28 :బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలోని ఈ.ఈ.ఈ విభాగం నందు వివిఎల్ఎస్ఐ డిజైన్ ఫ్లో మరియు హాండ్స్ ఆన్ ఎక్స్పీరియన్స్ విత్ ఈ డి ఏ టూల్స్ పై మూడు రోజుల హాండ్స్ ఆన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ను సోమవారం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేనీ శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు దొప్పలపూడి రామ్మోహన్ రావు ,సెక్రెటరీ శ్రీమానం నాగేశ్వరరావు , గెల్లి దిలీప్ కుమార్, జాయింట్ సెక్రెటరీ కొమ్మినేని హరి పద్మ ప్రసాద్, కోశాధికారి తాళ్లూరి రామకృష్ణ బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్.నజీర్ ఈ.ఈ.ఈ విభాగాధిపతి డాక్టర్ ఎన్.రమాదేవి సీనియర్ ప్రొఫెసర్ జి.రవికుమార్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు . ఈ కార్యక్రమానికి మావెన్ సిలికాన్ వి ఎల్ ఎస్ ఐ మరియు సిస్టం ట్రైనింగ్ సెంటర్ నుంచి సీనియర్ ఫ్యాకల్టీ గా ఉన్న బసవరాజు రిసోర్స్ పర్సన్ గా హాజరయ్యారు. అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇటువంటి హాండ్స్ ఆన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ వల్ల విద్యార్థుల యొక్క ప్రతిభ మెరుగుపడుతుంది అని ఈ విధమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఈ.ఈ.ఈ విభాగాన్ని అభినందించారు. సెక్రెటరీ మానం నాగేశ్వర రావు మాట్లాడుతూ ఇటువంటి ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ వల్ల విద్యార్థుల యొక్క ఉద్యోగ నైపుణ్యాలు పెరుగుతా యని విద్యార్థులు ఈ అవకాశాలను ఉపయోగించు కోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ నజీర్ మాట్లాడుతూ ఇటువంటి అనేక శిక్షణా కార్యక్రమాలలో విద్యార్థులు చురుకుగా పాల్గొని ఉద్యోగ నైపుణ్యాలను పెంచుకొని అనేకమైన ఉద్యోగాలు సాధించుకోవాలని కోరారు. విభాగాధిపతి డాక్టర్ ఎన్ రమాదేవి మాట్లాడుతూ ఇటువంటి శిక్షణా కార్యక్రమాల వలన విద్యార్థుల యొక్క నైపుణ్యత ఉద్యోగ అవకాశాలు ఎంతో మెరుగుపడతా యని వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమానికి డాక్టర్ ఎన్ కార్తిక్ మరియు శ్రీమతి ఎం నాగేంద్ర కోఆర్డినేటర్స్ గా వ్యవహరించారు .ఈ విధంగా మూడు రోజుల శిక్షణా కార్యక్రమం యొక్క ప్రారంభ ఉత్సవం ముగిసింది.

# జిల్లా కలెక్టర్ చొరవతో దివ్యాంగుడి కల నెరవేరిన వేళ...

భీమవరం, అక్టోబర్ 28: జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చొరవ, లైన్స్ క్లబ్ సౌజన్యంతో ఒక దివ్యాంగుడి కల నెరవేరింది... తాడేపల్లిగూడెం నివాసి, డిగ్రీ చదువుతున్న కోటిపల్లి సాయిబాబు అక్టోబర్ 7న పశ్చిమగోదావరి జిల్లా భీమవరం జిల్లా కలెక్టరేట్ నందు జరిగిన "మీకోసం" కార్యక్రమంలో దరఖాస్తు చేసుకుంటూ తాడేపల్లిగూడెం ప్రగతి కళాశాల నందు డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుచున్నానని 90 శాతం పైగా వికలాంగత్వం కలిగి ఉన్నానని రూ.15 వేలు మంజూరు చేయవలసిందిగా కోరుతూ, వికలాంగత్వం కారణంగా ఇంటి నుండి కాలే జీకి వెళ్లి రావడం కష్టంగా ఉందని, దివ్యాంగులు వినియోగించే మోటార్ సైకిల్ ఇప్పించవలసిందిగా జిల్లా కలెక్టర్ ను మౌఖికంగా అభ్యర్థించడం జరిగింది. రవాణా సౌకర్యం లేని కారణంగా ఒక విద్యార్థి చదువు ఆగిపోకూ డదనే ఆలోచన చేసిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఈ విషయాన్ని లైన్ సిహెచ్ కృష్ణంరాజుకు తెలియ జేయగా లైన్స్ క్లబ్ నుండి రూ. 1.20 లక్షలను సమకూర్చి హొండా యాక్టివా ఆర్టిఫిట్ త్రీచక్ర వాహనాన్ని ఈరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయంకు తీసుకువచ్చి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సాయిబాబాకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా దివ్యాంగుడు సాయిబాబా జిల్లా కలెక్టర్ కు, లైన్స్ క్లబ్ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.

# బాపట్ల జిల్లా అర్చక సేవా సంఘం నూతన కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎంపిక



కర్లపాలెం,అక్టోబర్ 28 : కర్లపాలెం మండల కేంద్రము లో పెద్దింటమ్మ దేవస్థానం లో నిర్వహించిన అర్చక సేవా సంఘ సర్వ సభ్య సమావేశం లో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.జిల్లా అధ్యక్షులుగా నందివెలుగు శేష గిరి రావు , జిల్లా ప్రధాకార్యదర్శి గా బృందా వనం గోపి చంద్ సమన్వయ కర్త గా మేడూరి శ్రీనివాసమూర్తి ఉపాధ్యక్షులుగా గూడూరి శ్రీనుబాబు కోశాధికారిగా శ్రీనివాసుల రామ భార్గవ కార్య నిర్వాహ కార్యదర్శిగా వినుకొండ సత్యంబాబు పరాశరం రమేష్ తదితరులు ఎంపిక అయ్యారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు నారాయణం వేణుగోపాల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంధ్యాల వెంకట రామలింగేశ్వర శాస్త్రి రాష్ట్ర ఉపాధ్యక్షులు బృందావనం శ్రీనుబాబు రాష్ట్ర కార్యదర్శి పరాశరం జగన్మోహనాచార్యులు మరియు పరిమి దత్తాత్రేయ శర్మ అనంత చక్రవర్తి యోగానంద్ పవన్ కుమార్ బాలకృష్ణ కొలను మోహన్ పాల్గొన్నారు.

# మీకోసం కార్యక్రమం లో ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత

## జిల్లా ఎస్పీ.శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు




రాయల్ జర్నలిజం,రాయచోటి, అక్టోబర్ 28: ప్రజల సమస్యలను స్పష్టంగా తెలుసుకొని వాటిని చట్టపరిధిలో విచారించి న్యాయం అందించడానికి అన్నమయ్య జిల్లా పోలీస్ శాఖ సిద్ధంగా ఉంటుందని ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు అన్నారు,ఈరోజు మీకోసం కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఫిర్యాదుదారులతో ఎస్పీ గారు స్వయంగా మాట్లాడి, వారి సమస్యను విని, సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేసి, వారి సమస్యను పరిష్కరించాలని సూచించారు,అంతేకాక సబ్ డివిజన్ పరిధిలో సర్కిల్ పరిధిలో మరియు పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించాలని, వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి సమస్యలను పూర్తిగా విని చట్ట పరిధిలో సమస్యలను పరిష్కరించాలని, సదరు ఫిర్యాదులను "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయాలని, జిల్లా ఎస్పీ శ్రీ.వి. విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు పోలీసు అధికారులను ఆదేశించారు, వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ గారు తెలిపారు,సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులకు సిబ్బంది సహాయం చేసి ప్రశాంతంగా తమ సమస్యను వివరించడానికి సహాయం చేశారు. సమస్య తీవ్రత ఎలా ఉన్నా చట్ట పరిధిలో పూర్తిస్థాయి విచారణ జరిపి నిర్ణీత గడువు లోపల పరిష్కారం అందించడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని, సమస్యను గూర్చి చింతించకుండా ధైర్యంగా వచ్చి ఫిర్యాదు చేసి పరిష్కారం పొందవచ్చని ఎస్పీ గారు ఫిర్యాదుదారులకు భరోసా కల్పించారు..

# వైఎస్ఆర్ సిపి నాయకుడు అమీర్ బాష మృతి పార్టీకి తీరనిలోటు



రాయల్ జర్నలిజం,రాయచోటి, అక్టోబర్ 28 ,సంబేపల్లె మండలం, ఎస్ సోమవరం గ్రామం దేవలంపేట కు చెందిన వైఎస్ఆర్ సిపి నాయకుడు అమీర్ బాష మృతి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. అమీర్ బాష గుండెపోటుతో ఇటీవల మృతి చెందారు. సోమవారం దేవలంపేటకు డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, సర్పంచుల సంఘ జిల్లా అధ్యక్షుడు చిదంబర్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి మండల కన్వీనర్ ఉదయ్ కుమార్ రెడ్డి,వైస్ ఎంపిపి పొత్తూరి రవీంద్ర నాయుడు, సర్పంచ్ పాల వెంకటరమణ నాయుడు లతో కలసి శ్రీకాంత్ రెడ్డి వెళ్లి వారి కుటుంభ సభ్యులను పరామర్శించి, అతని మృతిపట్ల సంతాపం తెలిపారు. పార్టీకి అతను చేసిన సేవలు మరువలేనివన్నారు. ఒక సర్పంచ్ గా,నాయకుడిగా, డీలర్ గా ఎస్ సోమవరం గ్రామానికి విశేష సేవలు అందించారన్నారు. ఆమీర్ బాష తో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుని శ్రీకాంత్ రెడ్డి దిగ్భ్రాంతికి గురయ్యారు. వైఎస్ఆర్ సిపి నాయకుడు సయ్యద్ సాబ్ ను పరామర్శించిన శ్రీకాంత్ రెడ్డిదేవలంపేటకు చెందిన వైఎస్ఆర్ సిపి నాయకుడు సయ్యద్ సాబ్ కు ఇటీవల కాలుకు తీవ్ర గాయం కావడం తో చికిత్స పొంది ఇంటివద్ద విశ్రాంతి పొందుచున్నారు. సయ్యద్ సాబ్ ను శ్రీకాంత్ రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులనడిగి తెలుసుకున్నారు.మండల జె సి ఎస్ కన్వీనర్ వడ్డీ వెంకట రమణా రెడ్డి,మాజీ మండల వ్యవసాయ సలహా సంఘ అధ్యక్షుడు వాసుదేవ రెడ్డి,జిల్లా కార్యదర్శి మల్లికార్జున రెడ్డి, ఎంఆర్ పి ఎస్ పెద్దయ్య, అహమ్మద్ బాష, సయ్యద్ బాబు, రెడ్డిబాష, ఖాదర్ బాష, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# మేం డోర్లే తెరిస్తే.. వైసీపీ పార్టీ ఖాళీ - జనసేన ఎమ్మెల్యే

అమరావతి :జనసేన ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్ సంచలన కామెంట్స్ చేశారు. జగన్ మోహన్ రెడ్డిని నమ్ముకుని ఎవరు వైసీపీలో లేరు.మేం డోర్ లు తెరిస్తే ఆ పార్టీ ఖాళీ అవుతుందని బాంబ్ పేల్చారు జనసేన ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్.త్వరలోనే డోర్లు ఓపెన్ చేస్తామని ప్రకటించారు. దొంగలు, దోపిడీ దారులకు మద్దతుగా నిలిచే నైజాం జగన్మోహన్ రెడ్డిది అన్నారు

జనసేన ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్.గుడ్ బుక్ అంటే వైసీపీ అధినేత కు అసలు తెలుసా.? అంటూ నిలదీశారు. నాలుగు నెలల్లో ప్రభుత్వం మీద కాదు జగన్మోహన్ రెడ్డికి సొంత పార్టీలో వ్యతిరేకత వస్తోందని తెలిపారు.

# ఏపీ రాజకీయాల్లో పవన్ ముద్ర




అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో జనసేన అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తనదైన ముద్ర వేస్తున్నారు. ప్రభుత్వానికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవడంతో పాటు ఎప్పటికప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న పరిణామాలపై తక్షణమే స్పందిస్తూ తనదైన శైలిలో ముందుకు సాగుతున్నారు.తనకు కేటాయించిన ఐదు శాఖలతో పాటు రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను గమనిస్తూ ఎప్పటికప్పుడు తగిన విధంగా సమయస్ఫూర్తితో నిర్ణయాలు తీసుకోవడంలో సఫలమయ్యారు. కూటమి ప్రభుత్వం తీసుకునే ఏ నిర్ణయానికైనా పవన్ కళ్యాణ్ తన పార్టీ తరపున పూర్తి సహకారాన్ని అందిస్తున్నారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల్లో తన మార్క్ సైతం ఉండేలా సలహాలు, సూచనలు అందిస్తున్నారు. తన దృష్టికి వచ్చిన ఎటువంటి సమస్యనైనా ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకోవడంతో పాటు తన సొంత నిధులను ఇస్తూ బాధితులకు బాసటగా నిలుస్తున్నారు. ప్రభుత్వం ఏర్పాటు కాకముందే పవన్ కళ్యాణ్ తన సొంత నిధులు కేటాయించడంలో ముందంజలో ఉన్నప్పటికీ ఉప ముఖ్యమంత్రి అయినా సరే ప్రభుత్వానికి ఎటువంటి భారం కలుగకుండా సొంత నిధులను మంజూరు చేస్తూ తనశైలిని కొనసాగిస్తున్నారు.

**ఆ ఉద్యోగులకు తీపి కబురు**

పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు తీపికబురు చెప్పారు. ఒప్పంద ఉద్యోగులకు పెండింగ్ ఉన్న జీతాలను చెల్లించాలని నిర్ణయించారు. పవన్ కళ్యాణ్ సూచనలతో.. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి, కమిషనర్ కృష్ణతేజను ఆదేశించడంతో ఉద్యోగులకు పెండింగ్ జీతాలు ఇచ్చే ప్రక్రియ చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా పీఆర్ ఇంజనీరింగ్ కార్యాలయాల్లో పనిచేసే సిబ్బందితో పాటు ఈఎన్‌సీ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించారు.. ఈ మేరకు చర్యలు తీసుకుంటున్నారు. అంతేకాదు పెండింగ్‌లో ఉన్న పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ తదితర సౌకర్యాలను పునరుద్ధరించనున్నారు.

**ప్రముఖ నటుడి భేటీ**

పవన్‌తో ప్రముఖ సినీ నటుడు, డైరెక్టర్ పార్థిబన్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. వీరిద్దరూ పలు విషయాలపై చర్చించుకున్నట్లు తెలుస్తోంది. రాధాకృష్ణన్ పార్థిబన్ కోలీవుడ్‌తోపాటు తెలుగులోనూ పలు చిత్రాల్లో నటించాడు. పార్థిబన్ దాదాపు 70కి పైగా సినిమాల్లో నటించారు. 16 సినిమాలకు దర్శకత్వం వహించారు. 14 సినిమాలకు నిర్మాతగా వ్యవహరించారు. టాలీవుడ్ సినీ రంగంతో కూడా ఆయనకు ఎంతో అనుబంధం ఉంది. 1984లో డైరెక్టర్ కే భాగ్యరాజ్ దగ్గర ఒక అసిస్టెంట్ డైరెక్టర్‌గా కెరీర్ ప్రారంభించారు.

# దళపతి విజయ్‌కి ఉదయనిధి స్టాలిన్ శుభాకాంక్షలు..



న్యూఢిల్లీ : తమిళ స్టార్ దళపతి విజయ్‌కి ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ శుభాకాంక్షలు తెలిపారు. విజయ్ తన పార్టీ తమిళ్ వెట్రి కజగం(టీవీకే) మొదటి రాష్ట్ర స్థాయి సమావేశాన్ని ఈ రోజు నిర్వహించారు."విజయ్ చాలా ఏళ్లుగా స్నేహితుడు. నాకు ఆయన చిన్నప్పటి నుంచి తెలుసు. నా ప్రొడక్షన్ హౌస్‌లో మొదటి సినిమా అతడిదే. అతను సన్నిహిత స్నేహితుడిగా ఉన్నాడు. విజయ్ రాజకీయాల్లో విజయం సాధించాలని కోరుకుంటున్నా" అని చెప్పారు.తమిళనాడు విల్లుపురం జిల్లా విక్రవాండిలో ఈ రోజు టీవీకే ద్వారా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. పార్టీని స్థాపించిన 8 నెలల తర్వాత తొలి సమావేశాన్ని నిర్వహించారు. ఇటీవలే ఆయన టీవీకే జెండాను ఆవిష్కరించారు. పార్టీ సిద్ధాంతాలు, రాష్ట్రానికి సంబంధించి విజయ్ తన రాజకీయ ఎజెండాను ప్రకటించాల్సి ఉంది. ఆయన పార్టీ సిద్ధాంతాలపై అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.పార్టీ సిద్ధాంతం గురించి ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ.. "ఎవరిని రాజకీయాల్లోకి రాకుండా ఆపలేం. ప్రతీ ఒక్కరికి పార్టీ పెట్టే హక్కు ఉంది. చాలా పార్టీలు వచ్చాయి, పోయాయి, కానీ ప్రజల కోసం పనిచేయడం వారి ఆమోదం పొందడం చాలా అవసరం. ఒక పార్టీకి సిద్ధాంత ముఖ్యం. ఆ సిద్ధాంతాన్ని ప్రజలు అంగీకరించడం ముఖ్యం" అని అన్నారు. విజయ్ మాత్రమే ఆయన పార్టీ సిద్ధాంతాన్ని నిర్వచించగలడని ఉదయనిధి చెప్పారు.విజయ్ పార్టీ 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో బరిలో దిగబోతోంది. ద్రవిడ రాజకీయాల్లో డీఎంకే, ఏఐడీఎంకే వంటి బలమైన శక్తుల్ని ఎదుర్కోబోతున్నారు. దీనికి తోడు బీజేపీ కూడా ఇటీవల పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్ల శాతాన్ని పెంచుకుంది. అన్నామలై నేతృత్వంలో బీజేపీ ఈ ఏడాది మంచి పురోగతి సాధించింది. 2026లో సత్తా చాటాలని కాషాయ పార్టీ అనుకుంటోంది. తమిళనాట మంచి స్టార్ డమ్ ఉన్న విజయ్ పార్టీలో తమిళ రాజకీయాల లెక్కలు మారే అవకాశం ఉంది.

# రాజకీయ తొలి ప్రసంగంతోనే ప్రభంజనం.. తమిళనాడు ప్రజల్ని కట్టిపడేసిన విజయ్ చెప్పిన చిన్న కథ



న్యూఢిల్లీ : దక్షిణాది రాష్ట్రాల్లోనే మరో అతిపెద్ద రాష్ట్రంగా ఉన్న తమిళనాడులో కొత్త పార్టీ పుట్టుకొచ్చింది. ఇప్పటికే జాతీయ , ప్రాంతీయ పార్టీలు బలంగానే ఉన్న ఈ రాష్ట్రంలో వాటిని ఢీకొనేందుకు సినీ నటుడు విజయ్ దళపతి తమిళగ వెట్రి కళగం అనే పేరుతో పార్టీ పెట్టడమే కాకుండా ఆదివారం తొలి రాజకీయ సభను నిర్వహించి సక్సెస్ అయ్యాడు.విళుపురం జిల్లా విక్రవాండి సమీపంలోని వి.సాలైలో మహానాడు బహిరంగసభ ద్వారా విజయ్ నిజంగా హీరో అనిపించుకున్నాడు. తమిళనాడులో త్వరలో జరగబోయే ఎన్నికల్లో తమ పార్టీ పోటీ చేస్తుందని..తప్పని సరిగా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశాడు. ఇక ప్రస్తుతం ఉన్న రాజకీయ పార్టీలు, ప్రభుత్వంపై పేరు ప్రస్తావించకుండా తనదైన స్టైల్లో సెటైరికల్‌గా విమర్శలు చేసారు.

**పొలిటికల్ సెటైరికల్ మూవీ..**

సినిమా హీరోలకు రాజకీయాలు అర్థం కాదు.. సినిమా వాళు రాజకీయాల్లో రాణించలేరు.. వంటి పొలిటికల్ పార్టీలు చేసే విమర్శలను ఓ చిన్న కథగా చెప్పుకొచ్చాడు విజయ్. ముందుగా బహిరంగ సభ వేదికపైకి నడుచుకుంటూ వస్తున్న విజయ్‌ని చూసి జనం కేకలు, అరుపులతో హోరెత్తించారు. మరికొందరు పార్టీ రంగులోని కండువాలను విసిరివేసి ఆయనకు సపోర్ట్ చేశారు. అందరి మధ్యలో చిరునవ్వులు చిందిస్తూ వచ్చిన విజయ్ చిన్న కథ చెప్పి అందరి దృష్టిని అకట్టుకున్నాడు. వేదికపై విజయ్ చెప్పిన కథే ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది.నటుడు విజయ్. అతను చెప్పిన చిన్న కథ ఇంటర్నెట్‌లో చర్చనీయాంశంగా మారింది.

**ఫస్ట్ స్పీచ్‌తో రెబల్ అయిన విజయ్..**

రాజకీయాల్లో రాణించాలంటే కాస్తో..కూస్తో ప్రత్యర్థులపై పంచ్‌లు కురిపించాలి అనే లాజిక్ పట్టుకున్న విజయ్ తన తొలి సభ ప్రసంగంలోనే ఆ వాగ్ధాటిని ప్రదర్శించాడు. ముందుగా దేశ స్వాతంత్ర్యం కోసం, రాష్ట్రం కోసం పాటు పడిన యోధులు, మహనీయుల్ని స్మరించుకున్న విజయ్ తన రాజకీయ శత్రువులను ఓ లిస్టుగా తయారు చేసుకున్నట్లుగా సభలో ఆయన ప్రసంగం ద్వారా తేటతెల్లనైంది. ప్రజలకు తాను ఏం చేయాలనుకున్నాడో చెప్పే ప్రసంగం మధ్యలోనే ఓ చిన్న కథ చెప్పి అందరి దృష్టిని ఆకర్షించాడు.

**విజయ్ నిజంగా దళపతే..**

నేను మీకు ఒక చిన్న కథ చెప్పనా? ఇది ఆడియో లాంచ్ లాగా ప్రేరణ కలిగించే కథ కాదు. ఒక దేశంలో ఎప్పుడైతే పెద్ద యుద్ధం వచ్చిందో ఆ దేశపు శక్తిమంతమైన నాయకత్వం పోయి ఆ బాధ్యత పచ్చ ఎద్దు చేతుల్లోకి వచ్చింది అని చెప్పాడు. దీనికి కొనసాగింపుగా ఆ దేశంలోని పెద్ద తలకాయలంతా భయపడ్డారు. చిన్న పిల్లవాడు ఆ దేశంలో సైన్యాన్ని నడిపించే బాధ్యతను స్వీకరించాడు ఇది యుద్ధభూమిలా ఉంటుందని చెప్పాడు.

**కథ రూపంలో ప్రత్యర్థులపై పంచ్‌లు..**

ఐతే ఇదంతా పేరు చెప్పకుండానే ఆయన రాజకీయాల్లోకి వస్తున్నానని చెప్పిన తర్వాత కొందరు చేసిన కామెంట్స్‌ని వినిపించాడు. నువ్వు చిన్న పిల్లవాడివి. ఇది పెద్ద యుద్ధభూమి. శక్తివంతమైన ప్రత్యర్థులు చాలా మంది ఉంటారు, మైదానంలో వారు కలిసే ప్రతిదీ సాధారణమైనది కాదు, వినండి, ఇది ఆట కాదుబీ బోర్నా సైన్యాన్ని నిర్వహించాలిబీ యుద్ధంలో శత్రువులందరినీ అధిగమించి దాడి చేయడం చాలా ముఖ్యంబీ ఆ యుద్ధంలో గెలవడమే ముఖ్యం.

**యుద్ధానికి నేను రెడీ అంటూ సంకేతం..**

ఏ కూటమి లేకుండా మీరు ఆ యుద్ధం ఎలా చేయగలరు? ఎలా గెలవాలి? అని పెద్ద తలకాయలందరూ ప్రశ్నించగా, సమాధానం చెప్పకుండా ఒంటరిగా సైన్యంతో యుద్ధానికి వెళ్లిన పాండ్య వంశానికి చెందిన ఆ బాలుడు ఏమయ్యాడో సంఘ సాహిత్యంలో చాలా చక్కగా చెప్పబడింది. చదవని, చదివి నేర్చుకోని వారుబీ కాకపోతే పాఠకులను అడిగి తెలుసుకోండి. కానీ బ్యాడ్ బాయ్ సార్ ఆ చిన్న పిల్లవాడు. అన్నాడు.

**విజయే పాండ్య రాజు..**

విజయ్ పాండ్య వంశానికి చెందిన కుర్రాడు, అందమైన పాండ్య రాజు అని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. అయితే రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు ఇప్పటికే విజయ్ పార్టీ మీద, ఆయన ప్రసంగం మీద విమర్శలు చేయడం మొదలుపెట్టారు.

# జైలుకెళ్లడం ఖాయం.. జగన్ మోహన్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేసిన యనమల రామకృష్ణుడు



అమరావతి : రాజకీయాల్లో హత్యలు ఉండవు, ఆత్మహత్యలే ఉంటాయనడానికి వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి రాజకీయ జీవితమే తాజా ఉదాహరణ అని తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు అన్నాడు.ఎన్సీఎల్టిలో తల్లిపై, చెల్లిపై కేసులేయడం ద్వారా జగన్ పూర్తిగా పాతాళానికి కూరుకుపోయాడు.. అందులో నుంచి అతన్ని బయటకు తీయడం దేవుడెరుగు.. జగన్ చేయి పట్టుకున్నోళ్లంతా పాతాళంలోకేనని యనమల అన్నారు. ఇది ఆస్తుల వివాదం కాదు.. ఇది రాజకీయ ఆత్మహత్యే. చివరికి జగన్ తన సొంత తల్లిని, చెల్లిని కూడా మోసం చేశాడు. వాళ్ల కుటుంబ తగాదాలు వాళ్లే రోడ్డుకీడ్చుకుని ఆ బురద మీడియాపైకి నెట్టడం హాస్యాస్పదం.షర్మిలకు ఇచ్చిన రూ. 200 కోట్లు జగన్ మోహన్ రెడ్డికి ఎక్కడివి అంటూ యనమల రామకృ ష్ణుడు ప్రశ్నించారు. 10ఏళ్లలో రూ. 200 కోట్లు ఇచ్చానని జగన్ పేర్కొన్నా ఇప్పటికీ ఐటీ, ఈడీ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నిం చారు. గత నాలుగైదు రోజులుగా పుంఖానుపుంఖాలుగా జగన్ అక్రమాస్తుల రగడ మీడియాలోనే కాదు, పబ్లిక్ గా జరుగుతుంటే ప్రభుత్వాలు, న్యాయస్థానాలు, దర్యాప్తు సంస్థల్లో కదలికలేవి..? ఒక ఆర్థిక నేరస్తుడు 11ఏళ్లుగా బెయిల్ పై ఉండటమేమిటి అంటూ యనమల ప్రశ్నించారు. 136డిశ్చార్జి పిటీషన్లు వేసి తనపై కేసుల విచారణను ముందుకు సాగకుండా ఇలా న్యాయవ్యవస్థకు, దర్యాప్తు సంస్థలకే పెనుసవాళ్లు విసురుతుంటే భారత రాజ్యాంగం ఉనికికే ప్రమాదం ఏర్పడుతుందని అన్నారు.జగన్ తీరుతో ఇప్పటికే అనేకమంది వైసీపీని వీడుతున్నారు. సురక్షిత ఆశ్రయంకోసం వేరే పార్టీల్లో చేరుతున్నారు. ఇక భవిష్యత్ లో జగన్మోహన రెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తారనుకోవడం పగటికలే. అందుకే ఎవరికి వారు దీపం ఉండగానే ఇల్లు చక్కపెట్టుకోవాలన్న ఆరాటంతో పోటీపడి వైసీపీ నుంచి దూకేస్తున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సగం మునిగిపోయిన నావ, పూర్తిగా మునిగిపోకముం దే అందరూ దూకేయడం బెటర్. ఇవాళ కాకపోతే రేపైనా జగన్ జైలుకెళ్లడం ఖాయం. పాత కేసులకుతోడు కొత్త కేసులు అనేకం ఆయన్ని మింగేయడానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో జగన్ తో ఉంటే అది ఆత్మహత్యా సదృశ్యమేనని యనమల రామకృష్ణుడు అన్నారు.కొడుకుగా తల్లిదండ్రులను మోసం చేశాడు.. అన్నగా చెల్లెళ్లను మోసం చేశాడు.. పార్టీ పెట్టి నాయకులను, కార్యకర్తలను మోసం చేశాడు.. అధికారం చేపట్టి అన్నివర్గాల ప్రజలను మోసం చేశాడు. అవినాష్ రెడ్డిని కాపాడటంకోసం సొంత చిన్నాన్న కుటుంబాన్నే మోసం చేశాడు. చిన్నాన్నను కిరాతకంగా హత్యచేసిన హంతకులకు రక్షణ కల్పించడమే కాదు, ఆ పాపంలో తానూ భాగస్వామి అయ్యాడు. చిన్నమ్మ సౌభాగ్యమ్మ, చెల్లి సునీత ఉసురు పోసుకున్నాడు, వాళ్ల కన్నీళ్లే వైసీపీకి శాపాలయ్యాయి. ఇప్పుడు ఏకంగా తల్లినీ, చెల్లిని ఏడిపిస్తున్నాడు. సీఎంగా గత ఐదేళ్లలో 8లక్షల కోట్ల అవినీతి కుంభకోణాలు చేశాడని జగన్ మోహన్ రెడ్డిపై యనమల తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు.

# దీపావళికి ముందే విద్యుత్ బిల్లు మాఫీ చేయబోతున్న ప్రభుత్వం



అమరావతి : అన్ని రాష్ట్రాలు కూడా విద్యుత్ బిల్లు విషయంలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి.సామాన్యులకు ఊరట కలిగే అంశంగా దీనిని చెప్పుకోవచ్చు. పేదల కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.తెలంగాణలో ఇప్పటికే ఉచిత విద్యుత్ స్కీమ్ అమలులో ఉంది. అంటే ప్రజలు ఒక్క రూపాయి కూడా కట్టకుండానే 200 యూనిట్ల వరకు ఫ్రీగా పొందుతున్నారు. మరి కొన్ని రాష్ట్రాలలో కూడా అలాంటి పథకం తెచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు.ఏపీలో కూడా కూటమి ప్రభుత్వపు నిర్ణయం వల్ల కొందరికి ఉచితంగానే కరెంట్ లభించనుంది. ఇప్పుడు భారత ప్రభుత్వం పౌరుల ప్రయోజనం కోసం తరచుగా కొన్ని ముఖ్యమైన పథకాలను ప్రవేశపెడుతుంది.ఇందులో భాగంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు విద్యుత్ బిల్లులను మాఫీ చేసే ప్రత్యేక చొరవను ప్రభుత్వం తీసుకుంది. 200 యూనిట్ల వరకు విద్యుత్ బిల్లు మాఫీ చేయబడతాయి. ఈ పథకం కింద, విద్యుత్తు వినియోగించే కుటుంబాలకు 200 యూనిట్ల వరకు వినియోగానికి సంబంధించిన బిల్లులు మాఫీ చేయబడతాయి. ఈ కార్యక్రమం ప్రత్యేకంగా ఆర్థికంగా వెనుకబడిన వ్యక్తుల కోసం మాత్రమే. విద్యుత్ బిల్లు భారాన్ని తగ్గించడంలో ఇది ఎంతో సహాయపడుతుంది. ఒక కుటుంబం కరెంటు బిల్లు 200 యూనిట్లలోపు ఉంటే మొత్తం బిల్లు మాఫీ అవుతుంది. అయితే, 200 యూనిట్లు దాటిన వారు ఈ ప్రయోజనానికి అర్హులు కాదు.మీరు విద్యుత్ వినియోగదారు అయితే మరియు ఈ పథకం ప్రయోజనాన్ని పొందాలనుకుంటే, మీరు ముందుగా నమోదు చేసుకోవాలి. నమోదు ప్రక్రియ ప్రారంభమైన తర్వాత కొన్ని పత్రాలను సమర్పించాలి. అవసరమైన పత్రాలు చూస్తే.. ఆధార్ కార్డ్,విద్యుత్ బిల్లు,ఆదాయ ధృవీకరణ పత్రం, నివాస ధృవీకరణ పత్రం, రేషన్ కార్డు, బ్యాంక్ ఖాతా సంఖ్య, ఈ పథకం సామాన్య ప్రజలకు గణనీయమైన ఉపశమనాన్ని అందించడానికి ఏర్పాటు చేయబడింది., ముఖ్యంగా దీపావళి పండుగను మరింత ఆనందదాయకంగా మార్చడానికి భారత ప్రభుత్వం ఈ పథకాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

# రైలులో మరొక నగరానికి కారు లేదా బైక్‌ను పంపడానికి ఎంత ఖర్చవుతుంది? తెలుసుకోండి




అమరావతి :కార్ బైక్ షిప్పింగ్ కోసం భారతీయ రైల్వే నియమాలు: భారతీయ రైల్వే ద్వారా ప్రతిరోజూ కోట్లాది మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు. దీని కోసం భారతీయ రైల్వే ప్రతిరోజూ లక్షలాది రైళ్లను నడుపుతోంది.ప్రజలు ఎక్కడికైనా వెళ్లాల్సి వచ్చినప్పుడు చాలా మంది రైలులో వెళ్లేందుకు ఇష్టపడతారు.రైలు ప్రయాణం చాలా సౌకర్యవంతంగా ఉంటుంది. ఈ పర్యటనలో మీరు అనేక సౌకర్యాలను కూడా పొందుతారు. ఇక్కడి నుంచి రైలులో కూడా ప్రజలు తమ సరుకులను తీసుకువెళుతున్నారు. ప్రజలు ఒక నగరం నుండి మరొక నగరానికి వలస వెళ్ళవలసి వచ్చినప్పుడు. కాబట్టి ప్రజలు తమ సామాను రైలులో కూడా తీసుకువెళతారు. మీరు రైలు నుండి మీ బైక్ మరియు కారుని కూడా తీసుకోవచ్చు. ప్రక్రియ ఏమిటి మరియు ఫీజు ఎంత?

**నేను బైక్‌ను ఎలా అరువు తీసుకోగలను?**

మీరు మీ బైక్‌ను రైలులో రెండు మార్గాల్లో తీసుకెళ్లవచ్చు. మీకు కావాలంటే, మీరు మీతో బైక్‌ను లగేజీగా తీసుకెళ్లవచ్చు. లేదా మీరు బైక్‌ను పార్శిల్‌గా రవాణా చేయవచ్చు. లగేజీ అంటే మీరు ప్రయాణం చేసినప్పుడు. అదే రైలుతో బైక్‌ను తీసుకెళ్లడం. కాబట్టి మీరు అక్కడికి రవాణా చేస్తున్నారు, అంటే మీరు బైక్‌లో వెళ్లడం లేదు, రైలులో బైక్‌ను పంపుతున్నారు.మీరు బైక్ కోసం లగేజీగా కూడా కొన్ని ఛార్జీలు చెల్లించాలి. బైక్ పార్శిల్ ద్వారా పంపాలంటే. కాబట్టి దగ్గరలోని రైల్వే స్టేషన్‌కి తీసుకెళ్లాలి. మీరు బైక్‌కు సంబంధించిన అన్ని పత్రాలను సమర్పించాలి. బైక్ పెట్రోల్ ట్యాంక్ ఖాళీ చేయాలి. దీని తర్వాత మీరు కొంత రుసుము చెల్లించాలి.

**రైలులో కారును ఎలా పంపాలి?**

మీకు కావాలంటే మీరు మీ కారును రైలులో కూడా పంపవచ్చు. కానీ మీరు దానిని సామానుగా పంపలేరు. మీరు ఆటోమొబైల్ మోస్తున్న వాహనం ద్వారా కారును పంపవచ్చు. పార్శిల్‌గా బుక్ చేసుకోవాలి.

**ఎంత వసూలు చేస్తారు?**

పార్సెల్‌లు భారతీయ రైల్వే రైళ్ల ద్వారా పంపబడతాయి. కాబట్టి ఇది వస్తువుల వ్యత్యాసం మరియు బరువు ప్రకారం లెక్కించబడుతుంది. మీ పార్శిల్ చిన్నది మరియు తక్కువ దూరం ప్రయాణిస్తున్నట్లయితే, మీరు ఎక్కువ చెల్లించాల్సిన అవసరం లేదు. పార్శిల్ పెద్దది మరియు ఎక్కువ దూరం వెళితే, మీరు ఎక్కువ చెల్లించాలి.మేము ఉజ్జాయింపు రేటు గురించి మాట్లాడినట్లయితే, మీరు బైక్‌ను 500 కి.మీ.లు రవాణా చేస్తున్నారు. కాబట్టి అతని సగటు అద్దె రూ.2000. వాహనాన్ని 500 కిలోమీటర్ల దూరం పంపుతున్నా. కాబట్టి అతను 8000 రూపాయల వరకు చెల్లించాలి. దీనికి ప్రత్యేక ప్యాకింగ్ ఛార్జీ ఉంటుంది.

# ఎంపీ అంటే ఇలా ఉండాలి.. దెబ్బకు ప్రధాని మోదీయే ఫిదా.!



న్యూఢిల్లీ : గోవాలో జరిగిన ఐరన్‌మ్యాన్ 70.3 ట్రయాథ్లాన్ ఛాలెంజ్‌ను పూర్తి చేసిన తొలి పార్లమెంటేరియన్‌గా బీజేపీ నేత, బెంగళూరు సౌత్‌కు చెందిన లోక్‌సభ ఎంపీ తేజస్వి సూర్య ఆదివారం నిలిచారు.ఈ ఈవెంట్‌లో 1.9 కిమీ ఈత, 90 కిమీ సైక్లింగ్, 21.1 కిమీ పరుగులో ఆయన పాల్గొన్నారు. ఈ ఘనత సాధించడానికి తనకు నాలుగు నెలలు శ్రమించినట్లు ఎంపీ తెలిపారు.తన ఫీట్ భారతీయ యువకులను ఫిట్‌నెస్ లక్ష్యాలను సాధించేలా ప్రోత్సహిస్తుందని ఆశిస్తున్నానట్లు ఆయన ట్విట్ చేశారు. ఈ విషయంపై ప్రధాని మోదీ కూడా ప్రశంసించాడు. 'ఫిట్‌నెస్-సంబంధిత కార్యకలాపాలను కొనసాగించడానికి ఇది చాలా మంది యువకులకు స్ఫూర్తినిస్తుందని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను.' అని ఆయన తేజస్వి సూర్య ప్రశంసిస్తూ ట్విట్ చేశాడు.2022 రిలే ఈవెంట్‌లో, సూర్య 90 కిమీ సైక్లింగ్ సెగ్మెంట్‌ను పూర్తి చేశాడు. ఇది ఐరన్‌మ్యాన్ ఎంట్రీ ఇచ్చాడు. అతను మొత్తం ఈవెంట్‌ను 8 గంటల 27 నిమిషాల 32 సెకన్లలో పూర్తి చేశాడు. ఐరన్‌మ్యాన్ 70.3 గోవాలో పురుషుల టైటిల్‌ను ఇండియన్ ఆర్మీకి చెందిన బిశ్వర్జిత్ సాయిఖోమ్ 4 గంటల, 32 నిమిషాల 4 సెకన్ల వ్యక్తిగత అత్యుత్తమ సమయంతో రేసును పూర్తి చేశాడు. మహిళల విభాగంలో ఈజిప్ట్ క్రీడాకారిణి యాస్మిన్ హలావా 5 గంటల 22 నిమిషాల 50 సెకన్లలో పూర్తి చేసి అగ్రస్థానంలో నిలిచింది.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# బిజెపి రాజకీయాలకు దిశా నిర్దేశం!



అమరావతి : ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపక దినమైన అక్టోబరు 12, విజయదశమి రోజున ఆర్ఎస్ఎస్ చీఫ్ డాక్టర్ మోహన్ భగవత్ ప్రసంగించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి దిగజారిన తర్వాత ఆయన చేసిన మరో ముఖ్యమైన ప్రసంగం నేపథ్యంలో ఇది జరిగింది. ఆ ప్రసంగంలో ఆయన నరేంద్ర మోడీనిలక్ష్యంగా చేసుకున్నారు. తాను మానవ మాత్రుడ్ని కాదని, దేవుడు తనను పంపాడని మోడీ చెప్పుకుంటున్నారని ఆయన వ్యాఖ్యానించారు. బిజెపి 303 సీట్ల నుండి 240 సీట్లకుపడిపోయిన నేపథ్యంలో భగవత్ మాట్లాడుతూ, 'ఒక వ్యక్తి సూపర్‌మ్యాన్‌గా వుండాలనికోరుకుంటాడు. ఆ తర్వాత దేవ దూత కావాలని, అటుపై భగవాన్ కావాలనికోరుకుం టాడు.' అని వ్యాఖ్యానించారు. గతంలో అంత సామర్థ్యం లేనందున తాము ఆర్ఎస్ఎస్ సాయం కోరామని, కానీ ఇప్పుడు మరింత సామర్థ్యాన్ని సముపార్జించుకున్నామని బిజెపి పేర్కొన్న మొదటి ఎన్నికలు కూడా ఇవే కావచ్చు. భగవత్ ఈ ప్రసంగంతో నరేంద్ర మోడీ తలకెక్కిన అహంకారాన్ని కింద కుదించారు. సంఘపరివార్‌గా పిలిచే ఆర్ఎస్ఎస్ కూటమి హర్యానా ఎన్నికల్లో అతిచురుగ్గా పనిచేసింది. దానికి తోడు ఎన్నికల కమిషన్ మ్యానిపులేషన్ సాయంతో బిజెపి అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ తప్పకుండా గెలుస్తుందనే భావనను పక్కకునెట్టి మరీ బిజెపి ఈ విజయాన్ని మూటగట్టుకుంది. తాజాగా దసరా ప్రసంగంలో ఆయన బిజెపి విధానాలనే చాలా వరకు ఏకరువు పెట్టారు. బిజెపియేతర ప్రభుత్వాలు వున్న రాష్ట్రాల్లో ఆర్ఎస్ఎస్ లక్ష్యాలను, కీలకమైన హిందూత్వ రాజకీయాలను ఎలా తీసుకెళ్లాలో చెప్పారు. 'డీప్ స్టేట్', 'వోకిజమ్', 'కల్చరల్ మార్క్సిస్ట్' వంటి పదాలు అన్ని సాంస్కృతిక సంప్రదాయాలకుశ త్రువులు" అని వ్యాఖ్యానించారు. ఇందుకువారు అనుసరించే పద్ధతి ముందుగా విద్యా సంస్థలను తమ ప్రభావం కిందకు తీసుకోవాలనుకుంటుంది. ఆ తర్వాత ఆలోచనలను, విలువలను, సమాజ విశ్వాసాలను నాశనం చేయడానికి వారు ప్రయత్నిస్తారు. అటుపై సమస్యలను కృత్రిమంగా సృష్టించి, ప్రజల్లో తాము బాధితులమనే భావనను పాదుకొల్పడానికి ప్రయత్నిస్తారు. ఆ తర్వాత, అసమ్మతినిరెచ్చగొడతారు, ప్రజలు దూకుడుగా వ్యవహరించేలా చేస్తారు. ఒక అరాచక వాతావరణాన్ని సృష్టిస్తారు, వ్యవస్థ పట్ల చట్టాలు, పాలన పట్ల ప్రజల్లో విద్వేషం నెలకొనేలా చేస్తారు. ఇవన్నీ చేసిన తర్వాత దేశంపై ఒకరి ఆధిపత్యం లేదా పెత్తనం చెలాయించడమన్నది చాలా సులభతరమై పోతుంది. "సామాజిక, రాజకీయ అన్యాయాలను సహించలేని ప్రజల ప్రవర్తన, వారి వైఖరులను ఉద్దేశిస్తూ, పెద్దగా ప్రాచుర్యంలో లేని పదం వోకిజం (మేల్కొలుపు)ను అత్యంత అవమానకరమైన రీతిలో మితవాదులు ఉపయోగించారు. ఆయన చేసిన ప్రసంగంలో ఇదే కీలకమైన వాక్యం. సామాజిక రాజకీయ వర్గాల్లో హిందూ మితవాదం ఆధిపత్యం చెలాయించేంత ఆర్ఎస్ఎస్ కూటమే ఈ పద్ధతిని అమలు చేస్తోంది. తన శాఖల ద్వారా అంటే సరస్వతి శిశుమందిర్, ఏకలవ్య విద్యాలయాలు వంటి పాఠశాలల ద్వారా, అలాగే తనకును విస్తృత నెట్‌వర్క్ ద్వారా, నోటి ప్రచారం ద్వారా దీనిని ముందుకు తీసుకెళు తుంది. అలాగే కుల, లింగ వివక్ష వ్యవస్థను పెంచుతును సామాజిక ఇంగితజ్ఞానాన్ని (సోషల్ కామన్‌సెన్స్) తనకును విస్తృత నెట్‌వర్కు ద్వారా ఇది ప్రభావితం చేస్తోంది. ఇక చివరగా బిజెపి సానుభూతి గల కార్పొరేట్, ఐటి విభాగాలు మీడియాను నియంత్రించడం ద్వారా సమాజంలోని పెద్ద వర్గం ఆలోచనా ధోరణిని హిందూ జాతీయవాద కార్యాచరణ రూపుదిద్దుతోంది. ఇప్పుడు వోకిజం (మేల్కొలుపు) ఏం చేస్తుంది? న్యాయమైన సమాజం కోసం ఇది ఆకాంక్షిస్తుంది, పోరాడు తోంది. కులం, మతం, రంగు, భాషల ప్రాతిపదికగా వివక్షను ప్రదర్శించడాన్ని ఇది వ్యతిరేకిస్తుంది. ఎల్‌జిబిటి హక్కులకు మద్దతి స్తుంది. అన్ని జీవుల సమానత్వపు హక్కులను హిందూ జాతీయవాద రాజకీయాల్లో చాలా కీలకమైన బ్రాహ్మణవాదం తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. దీన్నే మరికొద్దిగా స్పష్టంగా, సూటిగా చెప్పాలంటే పలు రకాల రాజకీయ ధోరణులకుమతం ముసుగు వేస్తారు. తాలిబన్, ముస్లిం బ్రదర్‌హుడ్, అలాగే శ్రీలంక, మయన్మార్‌ల్లో బౌద్ధమతం పేరుతో రాజకీయాలు, అసమానతలను పెంచి పోషిస్తును క్రైస్తవ ఛాందసవాదం ఇవన్నీ ఆ కోవలోకే వస్తాయి. స్థానిక పరిస్థితులపై ఆధారపడి వారు భిన్న వ్యక్తీకరణలకు పాల్పడుతుంటారు. మరో రకంగా చూసినట్లైతే, హిందూ జాతీయవాద సిద్ధాంత వ్యవస్థాపకులు, దళితులను, మహిళలను కించపరుస్తున్న మనుస్మృతిని ప్రశంసించారు. ముస్లింలు, క్రైస్తవులను కూడా ఆర్ఎస్ఎస్ విదేశీయులుగానే పరిగణిస్తోంది. 1984లో సిక్కుల ఊచకోతకు రహస్యంగా మద్దతిచ్చింది. ఒక సమాజంలో సామాజిక ఉద్యమాల లక్ష్యమైన సమానత్వపు విలువలను ముందుకు తీసుకెళ్ళడానికి చూస్తునుందున వోకిజాన్ని ఒక దుష్ట శక్తిగా, రుగ్మతగా మితవాద రాజకీయాలు భావిస్తున్నాయి. అణచివేతకుగురైన వర్గాలు చేసే చాలా ఉద్యమాల బలమైన కోరికే ప్రజాస్వామ్యం, దీనికోసమే ఇదంతా. భారతదేశంలో దళితులు, మహిళలు, ఎల్‌జిబిటి చేపట్టే ఉద్యమాలను హిందూ జాతీయవాదులు తక్కువ చేసి చూస్తున్నారు. ఛాందసవాద శక్తులు పాలన సాగించే ముస్లిం మెజారిటీ దేశాల్లో మహిళలు ప్రధాన లక్ష్యాలుగా మారుతున్నారు. సమానత్వపు విలువల స్థానే అసమాన విలువలతో కూడిన ప్రాచీన స్వర్ణయుగపు విలువలను ప్రవేశపెట్టాలనుది ఆర్ఎస్ఎస్ కూటమి ప్రయతుంగా వుంది. అణగారిన వర్గాల హక్కులను పెంపొందించే ఆలోచనలు, ఉద్యమాల కోసం ఆర్ఎస్ఎస్ సిద్ధాంతకర్తలు ఈ వోకిజం పదాన్ని ఉపయోగిస్తున్నారు. ఆర్ఎస్ఎస్, బిజెపిల మధ్య అంతర్గత ఘర్షణలు వారికే సంబంధించిన ప్రైవేటు అంశం కాగా, వాటి మధ్య ఇగో ఘర్షణలు వునుప్పటికీ ఈ రెండు సంస్థల మౌలిక విలువలు ఒక్కటే. ఇతర విషయాలు చాలా వాటిల్లో బిజెపి ఏం చెబుతోందో భగవత్ కూడా అదే చెబుతారు. "ఈ కారణంగా నేడు, దేశంలోనివాయవ్య సరిహద్దుల్లోనిపంజాబ్, జమ్మూ కాశ్మీర్, లడఖ్‌లు, సముద్ర హద్దులు కలిగిన కేరళ, తమిళనాడులు, బీహార్ నుండి మణిపూర్ వరకుమొత్తంగా పూర్వాంచల్ కల్లోలమయ్యాయి." అంటూ బిజెపియేతర పాలిత రాష్ట్రాలను ఆయన విమర్శించారు. లడఖ్‌ను, మణిపూర్‌ను ఒక గాటన కట్టడం ద్వారా వారి అసలు రంగు కూడా బయటపడింది. మణిపూర్‌లో కుకీలకు వ్యతిరేకంగా మరీ ముఖ్యంగా మహిళలపై అత్యంత హేయమైన రీతిలో హింస చోటు చేసుకుంది. ఈ విషయంలో బిజెపి ప్రభుత్వ ఉదాసీనత మరింత ఆందోళన కలిగిస్తోంది. లడఖ్‌కు సంబంధించినంత వరకు పర్యావరణాన్ని పరిరక్షించేందుకై, సమాన పౌరసత్వం కోసం అనేక ఉద్యమాలను మనం చూశాం. పోరాటాలు చేయాల్సినంత తీవ్రమైన అంశాలే అవి. ఎంత శాంతియుతమైన పోరాటం అది? గుర్తించదగినటువంటి సోనమ్ వాంగ్‌చుక్ నాయకత్వం గురించి స్వర్ణాక్షరాలతో రాయవచ్చు. అలాగే ఆర్ఎస్ఎస్ నుండి ఉద్భవించిన బిజెపి మొత్తంగా ఈ లడఖ్ ఉద్యమాన్ని ఏ విధంగా నిర్లక్ష్యం చేసిందో కనిపిస్తోంది. ఇది భారతదేశ సమకాలీన చరిత్రలో ఒక చీకటి అధ్యాయం. ఆర్‌జి కర్ మెడికల్ కాలేజీ విషాద ఘటన గురించి ప్రస్తావించడం, మరోవైపు మహిళా రెజ్లర్లపై జరిగిన అత్యాచారాలు దళిత బాలికలపై పెరుగుతును అత్యాచారాల పట్ల మౌనం పాటించడం చూస్తుంటే ఆయన పక్షపాతం అర్ధమవుతోంది. అత్యాచారమనేది ఇండియా (పట్టణ) ప్రాంతాల్లో జరుగుతుంది తప్ప భారత్ (గ్రామాల్లో)లో జరగదనిఈ మహానుభావుడు ఒకసారి వ్యాఖ్యానించారు. కానీ ఇటువంటి కేసుల్లో చాలా శాతం బిజెపి పాలిత రాష్ట్రాల్లోనే చోటు చేసుకుంటున్నాయి, అవి కూడా గ్రామాల్లోనో లేదా చిన్న పట్టణాల్లోనో జరుగుతున్నాయి. ఇలాంటి కేసులు అంటే దళితులపై అత్యాచారాలు 2022లో ఉత్తరప్రదేశ్‌లో 12,287 చోటు చేసుకోగా, ఆ తర్వాత స్థానంలో రాజస్థాన్ (8,651), మధ్యప్రదేశ్ (7,732) నమోదవుతున్నాయని, సామాజిక న్యాయం, మహిళా సాధికారత మంత్రిత్వ శాఖ విడుదల చేసిన నివేదిక పేర్కొంది. ఇది ఆందోళనకరమైన పరిణామం. బలహీను లుగా వుంటే తమనితాము రక్షించుకోలేరని అందువల్ల ఐక్యంగా, బలంగా వుండాలంటూ హిందువులను భగవత్ కోరడం ఆయన ప్రసంగంలో అత్యంత ముఖ్యమైన అంశంగా వుంది. భారతీయులుగా మనందరం సమైక్యంగా వుండనక్కరలేదా? భారత రాజ్యాంగం ప్రకారం భారతీయులుగా సమైక్యతతో వుండడంలో ఏదైనా సమస్య వుందా? భగవత్ వైపు నుండి మరో రకంగా ఆలోచించినట్లైతే ఇది కూడా కుతర్కమే అవుతుంది. ఎందుకంటే భారత రాజ్యాంగం పట్ల వారి విశ్వాసం కూడా ఎన్నికల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకునే వుంటుంది.

# కల్యాణ ఘడియలు వచ్చేశాయ్.. రెండు నెలల్లో 18 శుభ ముహూర్తాలు

అమరావతి : కల్యాణ ఘడియలు రావడంతో లోగిళ్లలో హడావుడి, దుకాణాల్లో సందడి కనపడుతోంది. దాదాపు ఏడాది తర్వాత అధిక సంఖ్యలో వివాహ ముహూర్తాలకు తేదీలు ఖరారవ్వడంతో ఉమ్మడి కృష్ణాలో పెళ్లిళ్ల సందడి మొదలైంది. దాదాపు 10 వేల మందికి ఆతిథ్యం ఇచ్చే రాష్ట్రంలోనే అతి పెద్ద, అన్ని సౌకర్యాలతో కూడిన విశాలమైన కన్వెన్షన్లు, గార్డెన్స్, కల్యాణ మందిరాలు పెనమలూరు, కంకిపాడు మండలాల్లో ఏడు ఉన్నాయి. మధ్యస్త వేదికలు 30కిపైగా, రెండు మూడు వందల మంది బంధుమిత్రులకు సరిపోయేవి మరో 15 ఉన్నాయి. కోలవెన్ను, ప్రొద్దుటూరు, కంకిపాడు, పెనమలూరు, ఆకునూరు, గండిగుంట, వణుకూరు తదితర మూడు మండలాల్లోని గ్రామాల్లో సామాజిక భవనాలు 12 అందుబాటులో ఉన్నాయి. ప్రైవేటు మండపాల్లో సగం మేర ఏడీ వంటి సౌకర్యాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.

### వివిధ వృత్తుల వారికి ఉపాధి

పురోహితులు, మంగళ వాయిద్యాలు, రజకులు, విద్యుత్తు, వేదిక అలంకరణ, మైక్ సెట్లు, విందు భోజనం తయారు, షామియానా, బంగారం, వెండి ఆభరణాల తయారీ, వస్త్ర దుకాణాలు, నిత్యావసరాలు, విస్తరాకులు తయారు చేసే స్వయం ఉపాధి సంఘాలు, తాంబూలాలు, పూలు, పండ్లు, కొబ్బరికాయలు, దండలు, అద్దె కార్లు, కళాకారులు, ఐస్ క్రీం తదితర వృత్తిదారులకు ఉపాధి లభిస్తుందని చెబుతున్నారు.

### 75 వేల మందికి చేతి నిండా పని

ఒక్కో వివాహ శుభకార్యంలో సరాసరిన ప్రత్యక్షంగా, పరోక్షంగా వందల మందికి పని దొరుకుతుంది. పెనమలూరు



నియోజకవర్గంలో సుమారు 75 వేల మందికి చేతినిండా పని దొరుకుందని అంచనా వేస్తున్నారు.

### ప్రముఖుల రాకతో సందడి

ఇక్కడ జరిగే ప్రముఖుల కుటుంబ సభ్యుల వివాహానికి గవర్నర్, ముఖ్యమంత్రి, కేంద్రరాష్ట్ర మంత్రులు, ఉన్నత న్యాయస్థానాల జడ్జిలు, రాష్ట్ర స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారుల రాకతో మరింత సందడి నెలకొంటోంది. రాష్ట్ర వ్యాప్తంగా వేలల్లో వివాహాలు జరిగే అవకాశం ఉంది. ఒక్కో వివాహానికి రూ.20లక్షల నుంచి రూ.కోటి వరకు ఖర్చు చేయనున్నారు. వచ్చే నవంబరులో 12, 13, 17, 18, 22, 23, 25, 26, 28, 29, డిసెంబరులో 4, 5, 9, 10, 11, 14, 15, 16వ తేదీలు శుభప్రదమైన రోజులుగా పండితులు చెబుతున్నారు.

# ఇది వైసీపీ కాదు.. కూటమి ప్రభుత్వం జాగ్రత్త: పవన్

అమరావతి :"ఇది వైసీపీ ప్రభుత్వం కాదు. ఎవరికి నచ్చినట్టు వారు చేయడానికి. ఎవరికి ఇష్టం వచ్చినట్టు వారు వ్యవహరించడానికి నిధులు దారి మళ్లించడానికి. ఇది కూటమి ప్రభుత్వం అన్న విషయం గుర్తు పెట్టుకోండి. ప్రతి పైసాకు.. లెక్క ఉంటుంది. ప్రతి రూపాయికీ జవాబుదారీ తనం ఉంటుంది" అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తేల్చి చెప్పారు. తాజాగా ఆయన పంచాయతీరాజ్ శాఖ అధికారులతో వీసీ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీలకు కేంద్రం నుంచి వచ్చిన నిధులపై ఆరా తీశారు. ఆయా నిధులను ఎలా ఖర్చు చేస్తున్నారో.. పూర్తి వివరాలు ప్రజలకు అందుబాటులో ఉండాలని పవన్ సూచించారు. "అందుబాటులో అంటే.. అర్థం కాని వివరాలు, ఇంగ్లీష్‌లో ఉండడం కాదు.

పదో తరగతి చదువుకున్న వారికి కూడా.. మనం ఏం చేస్తున్నామో.. చదవగానే అర్థం కావాలి. ప్రతి రూపాయికీ లెక్క చూపించాలి. ప్రతి గ్రామంలోనూ చేపట్టిన పనులు.. ఎవరు చేస్తున్నారు. ఏయే పనులకు ఎంతెంత ఖర్చు చేస్తున్నాం అనే వివరాలు స్పష్టంగా ఉండాలి" అని పవన్ ఆదేశించారు. గతంలో వైసీపీ హయాంలో కేంద్రం నుంచి పంచాయతీలకు వచ్చిన నిధులను దారి మళ్లించారన్న పవన్ కళ్యాణ్.. ఇప్పుడు కూటమి సర్కారుపై గ్రామీణులు చాలానే ఆశలు పెట్టుకున్నారని తెలిపారు.


# టెల్ అవీవ్‌లో ఉగ్రదాడి

జెరూసలెం: ఇజ్రాయెల్ రాజధాని టెల్ అవీవ్‌లో మొస్సాద్ ప్రధాన కార్యాలయం సమీపంలో ఆదివారం భారీ ఉగ్రదాడి జరిగింది. ఓ బస్టాండులోకి ట్రక్కు దూసుకువచ్చి పలువురిని ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆరుగురు మృతి చెందగా, 50 మందికి గాయాలయ్యాయి. పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. తొలుత ఓ బస్‌స్టాప్‌ను ట్రక్కు ఢీకొందని వార్తలొచ్చాయి. తర్వాత ఆ ట్రక్కు అక్కడే ఉన్న గిలాడి సైనిక స్థావరానికి చెందిన ఐడీఎఫ్ సైనికులపైనా దూసుకెళ్లినట్లు తెలుస్తోంది. గాయాల పాలైన 50 మంది కూడా సైనికులేనని స్థానిక న్యూస్ వెబ్‌సైట్ పేర్కొనడం గమనార్హం. ట్రక్కు డ్రైవర్‌ను అరబ్ జాతీయుడిగా గుర్తించారు. పోలీసులు వెంటనే అతడిని కాల్చి చంపినట్లు తెలుస్తోంది. మరోవైపు ఉత్తరగాజాలో మారణహోమం కొనసాగుతోంది. ఇజ్రాయెల్ సైన్యం (ఐడీఎఫ్) నిర్వహించిన దాడుల్లో రోజుకు 20 నుంచి 25 మంది ప్రాణాలు కోల్పోతూనే ఉన్నారు. శనివారం రాత్రి నుంచి ఐడీఎఫ్ జరిపిన దాడుల్లో దాదాపు 53 మంది మృతి చెందినట్లు పాలస్తీనా ఆరోగ్యశాఖ వర్గాలు తెలిపాయి. శనివారం రాత్రి బెట్ లాహియాలోని



ఆరు భవనాలపై ఐడీఎఫ్ నిర్వహించిన దాడుల్లో 35 మంది మరణించారు. ఆదివారం కూడా అదే ప్రాంతంలో మరో 10 మంది చనిపోయారు. అల్-షాతి శరణార్థి శిబిరంలోని పాఠశాలపై జరిగిన దాడిలో 8 మంది ప్రాణాలు కోల్పోయారు. దక్షిణ లెబనాన్‌లో హెజ్‌బొల్లా డ్రోన్ దాడిలో ఐడీఎఫ్‌కు చెందిన ఐదుగురు సైనికులు మృతి చెందారు. 14 మందికి గాయాలయ్యాయి. ఇందులో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉంది.

# మా ప్రతిస్పందన చాలా గట్టిగా ఉంటుంది: జైశంకర్



న్యూఢిల్లీ : దేశ ఆర్థిక రాజధాని ముంబై పై 26/11 పై భారీ ఉగ్రదాడి జరిగిన తరువాత అప్పటి ప్రభుత్వం ఎటువంటి స్పందన లేకుండా అలాగే ఉండిపోయిందని విదేశాంగమంత్రి ఎస్ జైశంకర్ అన్నారు. అయితే ఈ రోజు అలాంటి సంఘటన జరిగితే పరిస్థితి భిన్నంగా ఉండేదని చెప్పారు. "ముంబైలో ఏమి జరిగిందో మనం పునరావృతం చేయకూడదు. ఉగ్రదాడి జరిగింది కానీ దేశం నుంచి ప్రతిస్పందన లేదు" అని జైశంకర్ ఆదివారం ముంబైలో విలేకరులతో అన్నారు. "ముంబయి, ప్రపంచానికి ఉగ్రవాద వ్యతిరేక చిహ్నం" అని మంత్రి తెలిపారు. ఇప్పుడు "ప్రతిస్పందన ఉంటుంది" ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్ సభ్యదేశంగా ఉన్నప్పుడు ఉగ్రవాద నిరోధక కమిటీకి అధ్యక్షత వహించిందని జైశంకర్ తెలిపారు. "ఉగ్రవాద దాడికి గురైన హోటల్‌లోనే మేము కౌంటర్ టెర్రరిజం ప్యానెల్ సమావేశాన్ని నిర్వహించాము," అన్నారాయన. ఈ సమావేశం అక్టోబర్ 2022లో జరిగింది. "ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారతదేశం బలంగా నిలుస్తుందని ప్రజలకు తెలుసు. ఉగ్రవాదంపై పోరులో మేం నేడు అగ్రగామిగా ఉన్నామని జైశంకర్ అన్నారు. "మేము ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మాట్లాడతాం, ఎవరైనా ఏదైనా చేసినప్పుడు, ప్రతిస్పందన అదే విధంగా ఉంటుందని స్పష్టంగా తెలుస్తుంది," అన్నారాయన. ఏం మారింది"మేము ఉగ్రవాదాన్ని బహిర్గతం చేస్తాము. మేము ఎక్కడ పని చేయాలో అక్కడ గట్టిగా వ్యవహరిస్తాము," అని జై శంకర్ పరోక్షంగా పాకిస్తాన్ ఉద్దేశించి హెచ్చరించారు. అలాగే చైనాతో ఉన్న సరిహద్దు సమస్యను కూడా ఆయన ప్రస్తావించారు. ప్రతిష్టంభన ప్రారంభమైన 2020 ముందు ఉన్న పెట్రోలింగ్ తిరిగి ప్రారంభించామని ఆయన వెల్లడించారు."అక్టోబర్ 31, 2020కి ముందున్న పరిస్థితులు తిరిగి రావాలని మేము భావిస్తున్నాము, డెమ్‌చోక్, డెప్సాంగ్ వంటి ప్రాంతాల్లో పెట్రోలింగ్ ఏర్పాట్లు చేయబోతున్నాం. దీనికి కొంత సమయం పడుతుంది" అని జైశంకర్ అన్నారు. ముంబై పై దాడిముంబై పై 2008, నవంబర్ లో జరిగాయి. పాకిస్తాన్ కు చెందిన ఉగ్రవాద సంస్థ లష్కర్ ఏ తోయిబా పది మంది ఉగ్రవాదులను ముంబైకి దాడులు చేయడానికి ఉసికొల్పింది. దాదాపు మూడురోజుల పాటు ఉగ్రవాదులు పలు ప్రాంతాల్లో నరమేధం సృష్టించారు. 166 మంది ప్రజలు మరణించారు. దాదాపు 300 మంది గాయపడ్డారు. అప్పటి యూపీఏ ప్రభుత్వం దీనిపై ఎటువంటి ప్రతిదాడికి ఆదేశించలేదు. వైమానిక దళం పాకిస్తాన్ లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేస్తామని ప్రణాళికలు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం ఒప్పుకోలేదు.

# "మా నాన్నను చంపారు".. నెతన్యాహూకి అవమానం..

న్యూఢిల్లీ :ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు ప్రసంగాన్ని హమాస్ ఉగ్రదాడిలో బాధితులుగా ఉన్న ప్రజలు అడ్డుకున్నారు. అక్టోబర్ 07 నాటి జరిగిన దాడి సంస్మరణ సభ సందర్భంగా నెతన్యాహూ స్పీచ్‌కి అంతరాయం కలిగించారు. నెతన్యాహూ ఆందోళనకారులు నినాదాలు చేస్తున్నంత సేపు మౌనంగా కదలకుండా నిలబడి ఉన్నారు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్‌గా మారింది."నా తండ్రి హత్యకు గురయ్యాడు" అని ఆందోళనకారుల్లో ఒకరు నినాదాలు చేయగా.. మరొకరు "మీకు అవమానం" అంటూ నినాదాలు చేశారు. గతేడాది అక్టోబర్ 07న హమాస్ ఉగ్రవాదులు ఇజ్రాయిల్‌పై దాడి చేసి 1200 మందిని హతమార్చారు. అయితే, ఈ ఘటనకు పీఎం నెతన్యాహూ బాధ్యుడిగా చేస్తున్నారు. హమాస్ దాడిని పసిగట్టడంలో నెతన్యాహూ ప్రభుత్వం, ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు పూర్తిగా విఫలమైనట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. మరోవైపు బందీలగా ఉన్న వారి కుటుంబీలకు హమాస్‌తో ఒప్పందం కుదుర్చుకోవాలని ఇజ్రాయిల్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తున్నారు. మరోసారి చర్చలు జరిపేందుకు ఇజ్రా



యిల్ ఇంటెలిజెన్స్ చీఫ్ డేవిడ్ బర్నియా దోహా వెళ్లాల్సి ఉంది. ఈ నెల ప్రారంభంలో హమాస్ చీఫ్ యహ్యా సిన్వార్ హత్య తర్వాత, ఇజ్రాయిల్-హమాస్ ఒక పరిష్కారానికి రావాలని ఒత్తిడి పెరుగుతోంది. అంతకుముందు, ఖతార్ మరియు ఈజిప్ట్ ఇజ్రాయెల్ , హమాస్ మధ్య సంధి చర్చలకు మధ్యవర్తిత్వం వహించాయి.

# వారీ ఎనర్జీస్ కాసుల వర్షం.. లిస్టింగ్ తర్వాత 10శాతం డౌన్




న్యూఢిల్లీ : సోలార్ ప్యానెళ్ల తయారీ సంస్థ వారీ ఎనర్జీస్ మదుపర్లకు కాసుల వర్షం కురిపించింది. స్టాక్ ఎక్స్ఛేంజీల్లో సోమవారం దాదాపు 70 శాతం ప్రీమియంతో లిస్టయ్యింది. లిస్టింగ్ అనంతరం లాభాల స్వీకరణతో దాదాపు 10 శాతం క్షీణించినప్ప టికీ.. ఐపీఓలో షేర్లు అలాట్ అయినవారికి మాత్రం దీపావళి ముందు బంపర్ గిఫ్ట్ ఇచ్చినట్లయ్యింది. వారీ ఎనర్జీస్ ఇష్యూ ధర రూ.1503 కాగా.. బీఎస్ఈలో 69.66 శాతం ప్రీమియంతో రూ.2,550 వద్ద నమోదైంది. తర్వాత 72.98 శాతం లాభంతో రూ.2,600 వరకు దూసుకెళ్లింది. అటు ఎన్ఎస్ఈలోనూ 66.33 శాతం లాభంతో రూ.2500 వద్ద నమోదైంది. దీంతో కంపెనీ మార్కెట్ విలువ 67,866 కోట్లకు చేరింది. తర్వాత మదుపరులు లాభాల స్వీకరణకు దిగడంతో షేరు ధర 10 శాతం మేర కుంగింది. 12.20 నిమిషాలకు రూ.2417.45 వద్ద ట్రేడవుతోంది. రూ.4321.44 కోట్ల ఐపీఓలో భాగంగా సంస్థాగత మదుపర్ల నుంచి మంచి స్పందన రావడంతో వారీ ఎనర్జీస్ 76.34 రెట్లు సబ్‌స్క్రిప్షన్ అందుకున్న సంగతి తెలిసిందే. మరోవైపు గత కొన్ని రోజులుగా నష్టాల్లో ట్రేడవుతున్న సూచీలు ఇవాళ భారీ లాభాల్లో కదలాడుతు న్నాయి. మధ్యాహ్నం 12.30 గంటలకు 1,101.42 పాయింట్ల సెన్సెక్స్ లాభంతో 80,503.71 వద్ద.. నిఫ్టీ 290.15 పాయింట్ల లాభంతో 24,470.95 వద్ద కొనసాగుతున్నాయి. దీంతో మదుపర్ల సంపద దాదాపు 5.06 లక్షల కోట్లు మేర పెరిగి రూ.442 లక్షల కోట్లకు చేరింది. గమనిక: ఈ వార్త/ కథనం సమాచారం కోసం మాత్రమే. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులను ఈనాడు.నెట్ ప్రోత్సహి ంచడం లేదు. ఆర్థిక నిపుణుల సలహా మేరకు నిర్ణయం తీసుకోండి.

# పీజీ ఆర్ఎస్‌లో వచ్చిన ప్రతి అర్జీని ఆన్ లైన్‌లో నమోదు చేయాలి

## బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



రాయల్ జర్నలిజం,బాపట్ల , అక్టోబర్ 28 :పీజీ ఆర్ఎస్ లో వచ్చిన ప్రతి అర్జీని ఆన్ లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. కలెక్టర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు అర్జీల ద్వారా సమస్యలను వినతి పత్రాల ద్వారా విన్నవించారు. పీజీ ఆర్ఎస్ లో 148 అర్జీలు నమోదయ్యాయి. పీజీ ఆర్ఎస్ పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఆన్ లైన్ లో వచ్చిన ప్రతి అర్జీని నిక్షిప్తం చేయాలన్నారు. మంత్రులు, శాసనసభ్యులకు వచ్చిన అర్జీలను సైతం హొఆన్ లైన్ లో నమోదు చేసే ప్రక్రియ ప్రారంభమైందన్నారు. జిల్లాలోని ఎస్టీ అందరికీ ఆధార్ నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 31వ తేదీన దీపావళి పండుగ నేపథ్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకానికి అవసరతను బట్టి ముందస్తుగానే బ్యాంకుల నుంచి నగదు డ్రా చేసుకోవాలన్నారు. ఒకటో తేదీన ఉదయం ఐదున్నర గంటలకి లబ్ధిదారులకు సచివాలయాల సిబ్బంది పింఛన్ నగదు పంపిణీ చేయాలన్నారు. అక్రమాలు జరగకుండా మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు బాధ్యత వహించాలన్నారు. యువతలో నైపుణ్యాల గణన సర్వే ప్రక్రియ నవంబర్ ఒకటో తేదీ నుంచి ప్రారంభించాలన్నారు. ఇందుకోసం ప్రతి మండలానికి ఇద్దరు చొప్పున సచివాలయాల సిబ్బందిని ఎంపిక చేసి పంపాలన్నారు. సర్వే చేసే సచివాలయాల సిబ్బందికి ఈనెల 30వ తేదీన శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా హొఏక్ తా దివాస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. దేశవ్యాప్తంగా జరిగే ఈ కార్యక్రమాలను ప్రతి మండలంలోనూ నిర్వహించాలన్నారు. ఉదయం 7:30 గంటలకు ర్యాలీలు, రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. బాపట్ల జిల్లా కేంద్రంలో ఉదయం ఏడున్నర గంటలకు మున్సిపల్ పాఠశాల వద్ద నుంచి గడియార స్తంభం వరకు రన్ ఫర్ యూనిటీ, ర్యాలీ కార్యక్రమాలు జరుగుతా యన్నారు. అధికారులంతా హాజరు కావాలన్నారు. నవంబర్ ఒకటో తేదీ నుంచి కార్తీక మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో సూర్యలంక బీచ్ వద్ద సోమవారాలలో ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. సముద్ర తీరం వద్ద ఎలాంటి సమస్యలు ఉత్పన్నం గాకుండా అధికారులు చర్యలు తీసుకోవాల న్నారు. తాత్కాలిక మరుగుదొడ్లు, స్నానపు గదులు, దుస్తులు మార్చుకోవడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాల న్నారు. ప్లాస్టిక్ వస్తువులను వినియోగించరాదని అంశాన్ని బీచ్ ల వద్ద హోర్డింగ్ లు ఏర్పాటు చేయాల న్నారు. గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలన్నారు. కార్తిక మాసంలో పూజలు, తదుపరి స్నానాలు ఆచరించడానికి ప్రజలు అత్యధికంగా వచ్చే అవకాశం ఉన్నందున వైద్య శిబిరాలు సిద్ధంగా ఉంచాల న్నారు. ఆహార పదార్థాలకు ఎలాంటి నష్టం లేకుండా అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఆర్డీవో పి గ్లోరియా, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# సోదరి నివేదిత సేవలు చిరస్మరణీయం



రాయల్ జర్నలిజం,భట్టిప్రోలు, అక్టోబర్ 28: సోదరి నివేదిత జయంతిని సోమవారం మండలంలోని ఐలవరం రామాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆమె జయంతిని పురస్కరించుకొని భట్టిప్రోలు మండలం ఐలవరం పడమట వైపు రామాలయంలో బాపట్ల జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావుఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐర్లాండ్ దేశంలో జన్మించిన మార్గరెట్ బెల్ వివేకానందుని బోధనలతో ఆకర్షితురాలై భారతదేశానికి తను వచ్చి,హిందూ ధర్మాన్ని స్వీకరించి నివేదితగా పేరు మార్చు కొన్నదన్నారు. కలకత్తాలోని మురికివాడాలలో బాల బాలికలకు శుచి, శుభ్రత నేర్పించి భారతదేశంలో మొట్టమొదటి సారిగా కలకత్తాలో 1898లో బాగ్ బజార్ లో బాలికలకు విద్య అవసరమని గుర్తించి మహిళా పాఠశాలను స్థాపించి పాఠశాలలో వందేమాతరం గీతాన్ని ప్రార్థనాగీతం గా మార్చి స్వాతంత్ర కోసం పాటుపడిన వ్యక్తిఅన్నారు. స్వయంగా చరకా వోడికి స్వదేశీ వస్తువుల అవసరాన్ని తెలిపిన వ్యక్తి,మహిళాభివృద్ధికి పాటుబడిన వ్యక్తి సోదరి నివేదిత అని కలకత్తాలో 1906 లో వచ్చిన వరదల్లో అనేక సేవలు అందించిన,సోదరి నివేదిత సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ మహిళా కన్వీనర్ కొసనం వాణి, భజన ప్రముఖ్ కౌతరపు సుబ్రహ్మణ్య ప్రసాద్,కౌతరపు విజయలక్ష్మి,సంగాబత్తుని వెంకటేశ్వర్లు, అవ్వారు నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సీమల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- రూ 70 లక్షలతో చౌల్ట్రీ పునర్నిర్మాణం
- శాసనసభ్యులు నక్కా ఆనందబాబు



రాయల్ జర్నలిజం,భట్టిప్రోలు, అక్టోబర్ 28: గ్రామ సీమల అభివృద్ధికి రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తున్నదని మాజీ మంత్రి, వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు.సోమవారం భట్టిప్రోలు మండలం వెల్లటూరు నందు దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలో గల లోకల్ ఫండ్ చౌల్ట్రీ భవన పునర్నిర్మాణ పనులకు శాసనసభ్యులు ఆనందబాబు భూమి పూజ చేసి శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెూటూరు పుణ్య శ్రీనివాసరావు(చినబాబు)అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆనందబాబు మాట్లాడుతూ దేవాదాయ ధర్మాదాయ శాఖ సర్వ శ్రేయోనిధి నుండి రూ 7 లక్షల నిధులు సమకూర్చగా ప్రభుత్వం రూ 63 లక్షలు విడుదల చేసి మొత్తం రూ 70 లక్షలతో చౌల్ట్రీ భవన పునర్ నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ఈ షోల్ట్రి నిర్మాణం పూర్తయితే గ్రామ ప్రజలకు, బాటసారులకు,వలస లు వచ్చేవారికి చేతివృత్తుల వారికి, గ్రామంలో గాని చుట్టుపక్కల గాని ఎవరికైనా, తాత్కాలింగా నిలువనీడలేని వారికి అత్యంత ఉపయోగకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. వెల్లటూరు గ్రామ అభివృద్ధికి మరో రూ 30 లక్షల ప్రభుత్వ నిధులతో గ్రామంలో సిసి రోడ్లునిర్మాణాలు జరుగుతాయన్నారు. గడచిన ఐదు సంవత్సరాలలో ఏ గ్రామంలో కూడా ఎటువంటి అభివృద్ధి కానరాలేదన్నారు. అందుకే రాష్ట్ర ప్రజలు జగన్ రెడ్డికి 11 సీట్లు ఇచ్చి ఇంటి వద్ద కూర్చోబెట్టారన్నారు. అప్పటి ప్రభుత్వంలో అరాచకాలు, అకృత్యాలు తప్ప అభివృద్ధి కానరాలేదన్నారు. సెప్టెంబర్ నెలలో సంభవించిన తుఫాన్ల కారణంగా,వచ్చిన వరదకు నష్టపోయిన రైతులను,ప్రజలను ప్రభుత్వం సకాలంలో




ఆదుకున్నదని తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాల ప్రకారం ఉచిత గ్యాస్ సిలిండర్ అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఉచిత గ్యాస్ సిలిండర్ కు ఈనెల 29 నుండి గ్యాస్ బుకింగ్ చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. భవన నిర్మాణ కార్మికులకు పూర్తిస్థాయిలో పనులు కల్పించేందుకు,భవన నిర్మాణదారుల అవసరాలు తీర్చుకునేందుకు ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తున్నట్లు ఆనందబాబు పేర్కొన్నారు. ముందుగా దేవాదాయ శాఖ కార్యనిర్వహణాధికారి దీవి వెంకటప్పలాచార్యులు ఆధ్వర్యంలో ఆనందబాబుకు ఘన స్వాగతం పలికారు. అనంతరం చౌల్ట్రీ నిర్మాణ శిలాఫలకాన్ని ఆనందబాబు ప్రారంభించారు. అనంతరం భవన నిర్మాణ స్థలంలో భూమి పూజ నిర్వహించి, శంకుస్థాపన గావించారు. పూజా కార్యక్రమాలను కౌతా రాజేష్ శర్మ,కూరపాటి సుధాకర్ శర్మలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దారు ఎం శ్రీనివాసరావు, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిణి ఎస్ వి రమణ,గ్రామ సర్పంచ్ బొజ్జ రవి,మండల టిడిపి కన్వీనర్ వాకా ఆనంద శేషు బాబు, వెల్లటూరు ఎంపీటీసీ వాకా వెంకటనారాయణ, మట్టా శ్రీనివాసరావు, గ్రామ ప్రముఖులు, నియోజవర్గ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా చంద్రబాబు అడుగులు



రాయల్ జర్నలిజం, వేమూరు ( కొల్లూరు) అక్టోబర్ 28 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్నిమాన దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రేస్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ కైతేపల్లి షాలేమ్ రాజ్ పేర్కొన్నారు. సోమవారం వేమూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం లో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగు నెలల్లోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుందని, అప్పుల ఊబిలో ఉన్నప్పటికీ సకాలంలో పెన్షన్లు, జీతాలు అందిస్తూ ప్రజలందరి మన్ననలు పొందుతుందన్నారు. గత ప్రభుత్వం అభివృద్ధిలో రాష్ట్రాన్ని నిర్వీర్యం చేస్తే ప్రస్తుతం అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు సాగుతున్నారని వివరించారు. ఉచిత ఇసుక పాలసి ను అమలు చేస్తూ కూలీలందరికీ పని కల్పించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని. అదేవిధంగా రాజధాని అమరావతిని వేగంగా అభివృద్ధి చేస్తూ గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను పునరావృత్తం కాకుండా చర్యలు చేపట్టారన్నారు, రాజధాని అమరావతికి ప్రత్యేక రైలు మార్గం ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకుంటున్నటు వంటి చర్యలను ప్రజలు హర్షిస్తున్నట్టు గుర్తు చేశారు. అదేవిధంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్రమానికి దీపావళి నుంచి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల అమలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని షాలెం రాజు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పార్టీ శ్రేణులు సమిష్టిగా పనిచేసి పార్టీ ప్రతిష్ట పెంచాలని తెలియజేశారు. కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యత కల్పిస్తూ యువనేత మంత్రి లోకేష్ బాబు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. గతంలో సభ్యత్వం తీసుకున్న వ్యక్తి ప్రమాదవశాత్తు చనిపోతే రెండు లక్షల రూపాయల బీమా అందించే వారిని ప్రస్తుత ప్రమాద బీమాను 5 లక్షల రూపాయలకు పెంచి కార్యకర్తల సంక్షేమానికి తొలి ప్రాధాన్యత కల్పిస్తున్నారని కొనియాడారు. కావున ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్త తప్పనిసరిగా సభ్యత్వాన్ని స్వీకరించాలని కోరారు.

# నేటి నుండి ఉచిత గ్యాస్ సిలెండర్ పథకం కొరకు బుకింగ్-ఇక్కుర్తి శ్రీ నివాసరావు



రాయల్ జర్నలిజం,భట్టిప్రోలు, అక్టోబర్ 28: నేటి నుండి ఉచిత గ్యాస్ సిలెండర్ పథకం అమలు జరుగుతుందని బాపట్ల జిల్లా జనసేన సీనియర్ నాయకులు ఇక్కుర్తి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెల్లరేషన్ కార్డు కలిగి ఉండి,గ్యాస్ కనెక్షన్ అమలులో ఉన్న ప్రతి మహిళ గ్యాస్ బుకింగ్ చేసుకొనుట ఈరోజు నుండి ప్రారంబించవచ్చునని ఆయనన్నారు. అదికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం చెప్పిన ప్రతి హామీ అమలు చేస్తున్నదని వైసీపీ నాయకులకు ప్రభుత్వాన్ని విమర్శించడానికి ఏమీ చేయాలో తెలియక, సొంత చెల్లెలు షర్మిలను విమర్శించేందుకు వైసిపి కార్యకర్తలను ప్రేరేపిస్తున్నారన్నారు. వైసీపీకి సంబంధించిన కుటుంబ వ్యవహాలను బజారుకు ఎక్కించుకొని,వైయస్ షర్మిలను వైసిపి కార్యకర్తలు నాయకులు,ఆ నాయకులను షర్మిల విమర్శించి మాట్లాడటం జగమెరిగిన సత్యమని,అది కానక జనసేన పార్టీ వారిపై నిందలు వేయడం విడ్డురంగా ఉందని ఇక్కుర్తి అన్నారు. ప్రతి ఇంటికి అర్హులైన ప్రతి ఒక్కరికి ఉచిత గ్యాస్ సిలిండర్లు అందే వరకు కూటమి ప్రభుత్వంలోని ప్రతి కార్యకర్త పని చేస్తారన్నారు. వచ్చే 2029 ఎలక్షన్స్ సమయంలో వైనాట్ 175 సీట్ల కూటమి కొట్టి,జగన్ రెడ్డి రాష్ట్రం విడిచి పరుగెత్తే వరకు జనసేన పార్టీలోని ప్రతి కార్యకర్త నిద్రించదని బాపట్ల జిల్లా జన సేన సీనియర్ నారాయకులు ఇక్కుర్తి శ్రీనివాసరావు పేర్కొన్నారు. సెప్టెంబర్ లో జరిగిన వరదలను అధిగమించి బాధితులనుఆ దుకోవటంలో కూటమి ప్రభుత్వం ఎంతగానో శ్రమించిందన్నారు. గ్రామ సీమల అభివృద్ధికి, పంచాయతీరాజ్ శాఖ మాత్యులు,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఒకే రోజు రాష్ట్రంలో గ్రామసభలు నిర్వహించి, సమస్యలను తెలుసుకుని ఆ సమస్యల పరిష్కారానికి నిధులను కూడా విడుదల చేయడం జరిగిందన్నారు. గత ఐదు సంవత్సరాలుగా గ్రామాలను పట్టించుకున్న వైసీపీ నాయకుడే లేడు అన్నారు. పంచాయతీ గ్రాంట్ లను కూడా ఇతర పథకాలకు మళ్లించడం జరిగిందని శ్రీనివాసరావు ఎద్దేవా చేశారు.

# దీపావళికి తగు జాగ్రత్తలు పాటిస్తూ బాణాసంచా కాల్చుకోవాలి



రాయల్ జర్నలిజం,బాపట్ల, అక్టోబర్ 28:దీపావళికి తగు జాగ్ర త్తలు పాటిస్తూ బాణాసంచా కా ల్చుకోవాలని బాపట్ల ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు అన్నా రు. సోమవారం బాపట్ల ఫైర్ స్టేషన్ నుండి ఆయన మీడియాతో మా ట్లాడుతూ బాపట్ల నియోజ కవర్గ పట్టణ, గ్రామీణ ప్రజలకు ముం దుగా దీపావళి పండుగ శు భాకా ంక్షలు. ఇంటిల్లపాది పిల్లలు,పెద్దలు ప్రతి ఒక్కరూ సంతోషంగా దీపావళి పండుగను తగు జాగ్రత్తలతో బాణసంచాను కాల్చుకోవలని కోరుకుంటున్నామన్నారు.


**బాణసంచా కాల్చేటప్పుడు పాటించవలసిన జాగ్రత్తలు**:బాణసంచా కాల్చేటప్పుడు కాటన్ దుస్తులు కళ్ళజోడు ధరించాలి,బాణసంచా కాల్చేటప్పుడు ముఖమును ప్రక్కకు త్రిప్పి కాల్చవలెను,హొబహిరంగ ప్రదేశాల్లో ఎవరికి ఇబ్బంది లేకుండా బాణసంచా కాల్చాలి,నిప్పంటించిన పేలని బాణాసంచాని దగ్గరగా వెళ్లి ముట్టుకోకుండా వాటిపై నీటిని చల్లాలి,గాజు సీసాల్లో, లోహపు డబ్బాల్లో ఉంచి బాణసంచా కాల్చరాదు. మంటలు వేగంగా అంటుకునే పెట్రోల్ బంకులు, వరిగడ్డి వాములు, పూరి గుడిసెలు వంటి వాటికి దూరంగా బాణసంచా కాల్చాలి. ముసలి వారు,అనారోగ్యం ఉన్నవారు మరియు చిన్న పిల్లలు ఉన్న చోట ఎక్కువ శబ్దం వచ్చే టపాసులను కాల్చరాదు. అనుకోని సంఘటనలు జరిగినప్పుడు వాటిని ఎదుర్కోడానికి బక్కెట్లలో నీటిని మరియు ప్రథమ చికిత్స సామాగ్రిని సిద్ధంగా పెట్టుకోవాలి,శబ్ద కాలుష్యం, వాయు కాలుష్యము కలుగ కుండా పర్యావరణ హితమైన బాణసంచా కాల్చాలి, .ఆస్పత్రులు,స్కూల్స్, కార్యాలయాలకు దూరంగా బాణాసంచా కాల్చాలి. పిల్లలు, పెద్దల సమక్షంలో మాత్రమే బాణాసంచా కాల్చే విధంగా పెద్దలు చర్యలు తీసుకోవాలి. శ్వాసకోశ సంబంధిత రోగులు బాణాసంచాకు దూరంగా ఉండాలి. నేరుగా అగ్గిపుల్లలు వాడకుండా కొవ్వొత్తులు, అగర్బత్తి ల సహాయంతో బాణసంచా కాల్చాలి,గుర్తింపు పొందిన షాపుల్లో మాత్రమే బాణాసంచా కొనుగోలు చెయ్యాలి .ఏదైనా అనుకోని సంఘటన జరిగితే వెంటనే 101, 08643-224311 నెంబర్ కు కాల్ చేయాలని ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు తెలిపారు.

# నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి



రాయల్ జర్నలిజం,బాపట్ల, అక్టోబర్ 28 : నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని బాపట్ల జిల్లా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద జిల్లా సిపిఐ నాయకులు, కార్యకర్తలు నిరసన తెలియజేశారు. నిరసన కార్యక్రమంలో బాపట్ల జిల్లాహొ సిపిఐ సీనియర్ నాయకులు జెల్ది భాగ్య శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ పండుగ దినాల్లో పేదవాడు రెండు పూటలా తిండి తినలేక ఇబ్బందులు పడుతున్నారని నిన్న మొన్నటి వరకు కార్మికులు ఇసుక లేక పని లేక వీధుల పాలయ్యారని, కనీసం ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి పేదవానికి ఆకలి తీర్చే విధంగా ఆలోచించాలని నిత్యావసర వస్తువులు ధరలు చూస్తే ఆకాశం నుండి దిగి వచ్చే పరిస్థితి కనిపించలేదని వ్యవసాయ మార్కెట్ చూస్తే ఆకుకూరలు పదికి మూడు కట్టలు ఇచ్చే రోజులు పోయాయని ఒక కట్ట 15 అమ్మే స్థితికి వచ్చిందని నూనె పప్పు దినుసులు ఎవరికి నచ్చినట్టు వాళ్ళు అధిక ధరలతో అమ్ముతున్నారని చేతికి అందినంత దోపిడీ జరుగుతుందని ఈ పరిస్థితులను చక్కబెట్టాల్సిన అధికారులు ఏసీ గదులుకే పరిమితమయ్యారని కావున నిత్యావసర వస్తువులు ధరలు తగ్గించే ఏర్పాటు చేయాలని సిపిఐ నిరసన చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు మామిడి బత్తుల అశోక్, సుబ్బారెడ్డి, ఫణి, తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్‌లో 238 అర్జీలు స్వీకరణ...



ఏలూరు, (రాయల్ జర్నలిజం), అక్టోబర్ 28: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో అందిన ధరఖాస్తులను నిర్దేశించిన సమయంలోగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో అర్జీదారుల నుంచి 238 ధరఖాస్తులు స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, డిఆర్ఓ డి. పుష్పమణి, ఆర్డిఓ అచ్యుత అంబరీష్, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, డిప్యూటీ కలెక్టర్లు, భాస్కరరావు, ముక్కంటి లతో కలిసి ప్రజల నుండి పిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ దివ్యాంగుల అర్జీల స్వీకరణకు ఎటువంటి ఇబ్బందులు లేకుండే వారికి ప్రత్యేకమైన కౌంటరును ఏర్పాటు చేసి అర్జీలు సులభమార్గంలో అర్జీలు అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ ను కలెక్టర్ ఆదేశించారు. వివిధ సమస్యల పరిష్కారం కోసం అర్జీదారులు అందించిన వినతులను సకాలంలో పరిష్కరించి వాటికి సంబంధించిన పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కా రమే ధ్యేయంగా పిజిఆర్ఎస్ కార్యక్రమం ఉండాలన్నారు. ఫిర్యాదుదారులు విజ్ఞప్తులను అధికారులు క్షుణంగా పరిశీలించి రీఓపెనింగ్ లేకుండా చూడాల్సిన భాధ్యత అధికారులపై ఉందని కలెక్టర్ సూచించారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# జగన్ ఆర్థిక మూలాలపై గురి - ఢిల్లీ కేంద్రంగా, ఉక్కిరి బిక్కిరి..!



అమరావతి : ఏపీలో జగన్ లక్ష్యంగా రాజకీయం పదునెక్కింది. ఎన్నికల్లో ఓడిన తరువాత జగన్ అన్ని వైపుల నుంచి ఒత్తిడి ఎదుర్కొంటున్నారు. ఓడిపోయిన సమయంలోనే జగన్ ను ఉక్కిరి బిక్కిరి చేయటం ద్వారా పై చేయి సాధించాలని చంద్రబాబు భావిస్తున్నారు.షర్మిల వివాదం పీక్ కు చేరింది. అటు జగన్ కంపెనీల భూముల వ్యవహారం మరో సారి తెర మీదకు వచ్చింది. సొంత పార్టీ సీనియర్లు పార్టీ వీడుతున్నారు. అయితే, అక్కడే అసలు ట్విస్ట్ ఉంది. జగన్ ఏం చేయబోతున్నారు.

**ఉక్కిరి బిక్కిరి**

జగన్ రాజకీయంగా మరో సారి ముప్పేట దాడి ఫేస్ చేస్తున్నారు. 2012 లో కాంగ్రెస్ వీడి వైసీపీ ఏర్పాటు..కేసుల్లో జైలు శిక్ష సమయంలో ఎదుర్కొన్న పరిస్థితులు తిరిగి జగన్ రాజకీయ జీవితంలో రిపీట్ అవుతున్నాయి. షర్మిల తాజాగా జగన్ షేర్లు అమ్మటం ద్వారా బెయిల్ రద్దుకు కుట్ర చేసారనేది వైసీపీ ఆరోపణ. దీన్ని షర్మిల ఖండించారు. అయితే, వైసీపీ అనుమానిస్తున్నట్లుగా జరిగితే జగన్ కేసుల్లో కీలక మలుపు చోటు చేసుకునే అవకాశం ఉంది. నాడు సీబీఐ కేసుల్లో జగన్ 16 నెలలు జైలులో ఉన్న సమయంలో వ్యాపారం, పార్టీ, కుటుంబ పరంగా జగన్ అనేక సమస్యలు ఎదుర్కొన్నారు.

**ఏం చేయబోతున్నారు**

అయితే, అప్పటికీ .. ఇప్పటికీ ప్రధాన మార్పు ఉంది. నాడు జగన్ జైలులో ఉన్న సమయంలో తల్లి విజయమ్మ, సోదరి షర్మిల అన్న తరపున పార్టీ కోసం రోడ్డు మీదకు వచ్చారు. ఇప్పుడు జగన్ కు ఆ ఇద్దరితోనూ వైరం పతాక స్థాయికి చేరింది. ఇదే సమయంలో పార్టీ సీనియర్లు ఒక్కొక్కరుగా పార్టీ వీడుతున్నారు. అటు టీడీపీ, జనసేన జగన్ పైన రాజకీయ దాడి తీవ్రతరం చేసాయి. జగన్ కంపెనీలకు చెందని భూముల పైన కూటమి ప్రభుత్వం ఫోకస్ చేసింది. అటు జగన్ బెయిల్ రద్దు చేయాలంటూ దాఖలు చేసిన కేసులు కోర్టుల్లో ఉన్నాయి. ఇదే సమయంలో జమిలి ఎన్నికల అంశం తెర మీదకు వచ్చింది. పార్టీలో పరిణామాలు శ్రేణులకు అంతు చిక్కటం లేదు.

**ఒంటరైన జగన్**

జగన్ మాత్రం ఒంటరిగా ఫైట్ చేస్తున్నారు. గతం కంటే భిన్నంగా వ్యవహరిస్తున్నారు. ఓటమి తరువాత జగన్ లో మార్పు వచ్చిందని భావిస్తున్న సమయంలోనే.. సమస్యలు ముప్పేట దాడి చేస్తున్నాయి. జగన్ ను ఆత్మరక్షణలో పడేయటమే చంద్రబాబు వ్యూహంగా కనిపిస్తోంది. జగన్ కు ఢిల్లీలో ఏ స్థాయిలో మద్దతు ఉందనేది అంతు చిక్కని అంశం. పార్టీలో తొలి నుంచి ఉన్న నేతలు జగన్ కు అండగా నిలుస్తున్నారు. అయితే, పార్టీ తిరిగి బలోపేతం చేయాల్సిన సమయంలో జగన్ ఎదుర్కొంటున్న పరిస్థితులు పార్టీ శ్రేణులకు మింగుడు పడటం లేదు. దీంతో..నాడు ఇదే రకమైన పరిస్థితిని ఒంటరిగానే ఎదుర్కొని.. పాదయాత్ర ద్వారా అధికారంలోకి వచ్చిన జగన్ .. ఇప్పుడు ఈ పరిస్థితుల్లో ఏం చేయబోతున్నారు. ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారనేది ఆసక్తిని పెంచుతోంది.

# ఏపీలో బీజేపీ కొత్త గేమ్ - టార్గెట్ ఫిక్స్..!



అమరావతి:ఏపీలో రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. మూడు పార్టీలు ప్రభుత్వం నడుపుతున్నాయి. అటు కేంద్రం..ఇటు రాష్ట్రంలోనూ మూడు పార్టీలు అధికారంలో భాగస్వాములుగా ఉన్నాయి.మూడు పార్టీలు కలిసి ఉంటూనే ఎవరికి వారు తమ పార్టీ బలం పెంచుకునేందుకు వ్యూహాలు అమలు చేస్తున్నాయి. ఇదే సమయంలో ఏపీలో బీజేపీ భవిష్యత్ ప్రణాళికలు.. కేంద్ర సహకారం ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి ఆసక్తి కర విశ్లేషణ చేసారు.

**రాష్ట్రంలో కొత్త లెక్కలు**

ఏపీలో బలోపేతం కావాలని బీజేపీ భావిస్తోంది. ప్రస్తుతం పొత్తులతో ముందు సాగుతున్నా రానున్న రోజుల్లో బలోపేతం కు ఇదే సరైన సమయంగా భావిస్తోంది. ఏపీకి కేంద్రం అందిస్తున్న సహకారం పైన పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని పార్టీ నేతలకు ఢిల్లీ నాయకత్వం దిశా నిర్దేశం చేసింది. ఈ నాలుగు నెలల కాలంలో కేంద్రం ఏపీ కోసం తీసుకున్న నిర్ణయాలపైన ప్రత్యేకంగా మార్గ నిర్దేశం చేస్తున్నారు. ఇటు పురందేశ్వరి సైతం కీలక వ్యాఖ్యలు చేసారు. బీజేపీ అన్ని రాజకీయ పార్టీలకంటే భిన్నమైనదని చెప్పుకొచ్చారు.గతంలో 11కోట్ల సభ్యత్వాన్ని ఆరునెలలో చేసామని, ఇప్పుడు 45 రోజుల్లో 22 లక్షల సభ్యత్వాన్ని నమోదు చేసామని పురందేశ్వరి తెలిపారు.

**ఏపీలో బలోపేతం**

ఏపీలో రానున్న రోజుల్లో బీజేపీ ఒక బలమైన రాజకీయ పార్టీగా నిలబెట్టేందుకు పని చేస్తున్నామని పురందేశ్వరి వెల్లడించారు. ఏపీలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలలో కేంద్రం సహాయ సహకారాలు అందిస్తామని ఆమె హామీ ఇచ్చారు. తాజాగా కేంద్రం అమరావతి కనెక్టివిటీ కొరకు రైల్వే నిర్మాణం చేపట్టడం సంతోషకరమని అన్నారు. కాగా రోడ్ల నిర్మాణం కోసం కేంద్రం సహకారం అందిస్తుందని, 12,500 కోట్ల రూపాయలు పోలవరం పూర్తి చేయటానికి నిధులు కేటాయిస్తామని పురందేశ్వరి హామీ ఇచ్చారు. 900 కోట్ల పై చిలుకు దెబ్బతిన్న డయాఫ్రం వాల్ నిర్మాణం కోసం సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. దేశంలో ఎన్డీయే ఉండాలని, రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ఉండాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారని పురందేశ్వరి వ్యాఖ్యానించారు.

**కేంద్ర సాయం**

రూ. 2,245 కోట్ల నిధులతో ఎర్రుపాలెం నుంచి నంబూరు వరకు 57 కిలోమీటర్లు మేరకు అమరావతికి ప్రత్యేక రైల్వే లైన్‌ను కేంద్రం మంజూరు చేసిన అంశాన్ని ప్రకటించటం సంతోషంగా వుందన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఈ ప్రాజెక్టు దోహద పడుతుందన్నారు. అమరావతినే రాజధాని అని మొదటి నుంచీ బీజేపీ చెబుతోందని, కేంద్రం కూడా అమరావతి రాజధాని అని మొదటి నుండి ప్రతిపాదిస్తూనే వస్తోందని పురందేశ్వరి అన్నారు. రాజధాని కోసం ప్రత్యేక నిధులు ప్రపంచ బ్యాంకుల నుంచి ఇప్పిస్తామని కేంద్రం హామీ ఇచ్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సింహ భాగం కేంద్రం నిధులు ఇస్తుందన్నారు.

# ఆ జిల్లాలో మిగిలేది ఎవరు? ఆ ఇద్దరు మహిళా నేతలు సైతం.. జగన్ కలవరం!





అమరావతి: గుంటూరు జిల్లా పేరు చెబితేనే జగన్ హడలెత్తిపోతున్నారు. ఆ జిల్లాకు చెందిన నేతలు ఒక్కొక్కరు పార్టీకి గుడ్ బై చెబుతున్నారు. ఎన్నికల్లో వైసీపీకి ఘోర పరాజయం ఎదురైంది.అది మొదలు గుంటూరు జిల్లాకు చెందిన నేతలు పార్టీకి గుడ్ బై చెబుతూ వస్తున్నారు. ఇప్పటివరకు కీలక నేతలుగా ఉన్న చాలామంది పార్టీ నుంచి బయటకు వెళ్లిపోయారు. ప్రధానంగా పార్టీలో సీనియర్ నేతగా ఉన్న ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు కుటుంబం దాదాపు వైసీపీకి దూరమైనట్టే. ఆయన అల్లుడు, గుంటూరు పార్లమెంట్ స్థానానికి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన కిలారి రోశయ్య జనసేనలో చేరారు. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు ఉన్నారు. వయోభారంతో బాధపడుతుండడంతో ఆయన ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. కానీ ఆయన సైతం వైసీపీలో ఉండేందుకు పెద్దగా ఆసక్తి చూపడం లేదని తెలుస్తోంది. అందుకే పార్టీ కార్యక్రమాలకు హాజరు కావడం మానేశారు. మరోవైపు మాజీ ఎమ్మెల్యే మద్దాలి గిరి సైతం పార్టీకి గుడ్ బై చెప్పారు. వైసిపి హయాంలో టిడిపి నుంచి చేరారు ఈయన. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తూ వచ్చారు. ఎంతో నమ్మకంతో టిడిపి నుంచి వైసీపీ లోకి వస్తే ఆయనకు ఎన్నికల్లో టికెట్ ఇవ్వలేదు. మంత్రిగా ఉన్న విడదల రజినీకి ఇక్కడి టిక్కెట్ ను కట్టబెట్టారు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యారు మద్దాలి గిరి. ఎన్నికల్లో వైసీపీ ఓడిపోవడంతో ఆయన పార్టీని వీడారు. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో గుంటూరు నుంచి వైసీపీలో యాక్టివ్ గా ఉన్నది ఒక్క అంబటి రాంబాబు మాత్రమే. మిగతావారు ఉన్నారంటే ఉన్నారు. అలానే అనుకోవాలి. ప్రభావం చూపగలిగే నాయకులు ఒక్కరు కూడా వైసీపీలో ఉంటారా? లేదా? అన్నది అనుమానమే. ప్రస్తుతానికి అయితే ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, నందిగాం సురేష్ లాంటి నేతలే మిగులుతారని చర్చ నడుస్తోంది.


**సుచరిత పయనం ఎటు?**

వైసిపి ప్రభుత్వ హయాంలో ఒక వెలుగు వెలిగారు జిల్లాకు చెందిన ఇద్దరు మహిళ నేతలు.తొలి క్యాబినెట్లో హెూం శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు మేకతోటి సుచరిత. అయితే విస్తరణలో ఆమె తొలగింపు తప్పలేదు. అప్పటినుంచి తీవ్ర నిరాశతో ఉండేవారు. ఎన్నికలకు ముందు కూడా చాలా రకాల అవమానాలు ఎదురయ్యాయి ఆమెకు. అయితే ఎన్నికల్లో సైతం ఆమె సీటును మార్చారు. సొంత నియోజకవర్గానికి కాదని తాడికొండకు పంపిం చారు. అక్కడ ఆమె ఓడిపోయారు. అప్పటి నుంచి పార్టీ కార్యకలా పాలకు దూరంగా ఉన్నారు. అయితే ఆమె పార్టీ మారడం ఖాయమని ప్రచారం జరుగుతోంది. కూటమిలోని ఆ రెండు పార్టీల నుంచి అనుమతి వచ్చిన మరుక్షణం పార్టీ జంప్ అవుతారని తెలుస్తోంది.

**జనసేన టచ్లోకి రజని**

మరోవైపు తాజా మాజీ మంత్రి విడదల రజిని సైతం పార్టీ కార్యక్రమాల్లో పెద్దగా కనిపించడం లేదు. జగన్ వెంట నిత్యం కనిపించేవారు ఆమె. ప్రెస్ మీట్లలో సైతం తన వాయిస్ ని వినిపించేవారు. ఎందుకో ఈ మధ్య కనిపించడం మానేశారు. ముఖ్యంగా యాంకర్ శ్యామల అధికార ప్రతినిధిగా మారిన తర్వాత ఆమె ఎక్కువగా కనిపిస్తున్నారు. విడదల రజిని ప్లేస్ ను ఆమె సెట్ అయిపోయారని వైసీపీలో సెటైర్లు పడుతున్నాయి. మరోవైపు విడదల రజిని జనసేన లో చేరతారని పెద్ద ఎత్తున ప్రచారం ప్రారంభం అయ్యింది. ఆమె భర్త కాపు సామాజిక వర్గానికి చెందినవారు. ఎప్పటినుంచో పవన్ కళ్యాణ్ తో టచ్ లో ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పవన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని.. రజిని పార్టీ మారడం ఖాయమని తెలుస్తోంది. అందుకే వైసిపి కార్యక్రమాలకు హాజరు కావడం తగ్గించేసారని కూడా టాక్ నడుస్తోంది. ఈ తరుణంలో గుంటూరు జిల్లా అంటేనే జగన్ భయపడిపోతున్నారు. ఎంతమంది పార్టీ నేతలు మిగులుతారో తెలియని పరిస్థితి అక్కడ ఉంది.

# ౬౦ ఏళ్ల కల.. పట్టాలెక్కబోతోంది..



కుక్కునూరు : గత 60 ఏళ్లుగా దస్త్రాల్లో నానుతున్న భద్రాచలం రోడ్డు - కొవ్వూరు రైల్వే లైను పట్టాలెక్కే పరిస్థితి కనిపిస్తోంది.దీనికి సంబంధించి భూసేకరణ చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించటంతో మళ్లీ ఆశలు చిగురిస్తున్నాయి. ఈ లైను నిర్మాణం జరిగితే.. జిల్లాలోని మెట్ట మండలాలకు రైలు ప్రయాణం చేరువవుతుంది. ప్రస్తుతం తెలంగాణ నుంచి ఆంధ్రా వరకు నిర్మిస్తున్న గ్రీన్‌ఫీల్డ్ హైవేకు అనుసంధానంగా ఈ లైను నిర్మాణం కొనసాగుతుందంటున్నారు. తెలంగాణ ప్రభుత్వం మాత్రం తల్లాడ - దేవరపల్లి హైవేకు అనుసంధానంగా లైను వెళ్లేలా ఉండాలని కోరుతోంది. ఈ రెండింటిలో ఏది సాకారం అయినా జిల్లాలోని మెట్ట ప్రాంతానికి మేలు జరుగుతుంది. గ్రీన్‌ఫీల్డ్ హైవే వైపు అయితే చింతలపూడి, టి.నరసాపురం మండలాలకు రైలు ప్రయాణం దగ్గరవుతుంది. మిగిలిన జీలుగుమిల్లి, జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం మండలాలకు ఏ వైపు నుంచి లైను నిర్మించినా రైలు మార్గం సమీపిస్తుంది.ప్రస్తుతం సత్తుపల్లి నుంచే... గతంలో భద్రాచలం రోడ్డు (కొత్తగూడెం) రైల్వేస్టేషన్ నుంచి ఈ లైను కొవ్వూరు వరకు నిర్మించాలనే ప్రతిపాదన ఉండేది. ఇప్పుడు కొత్తగూడెం నుంచి సత్తుపల్లి వరకు సింగరేణి, దక్షిణ మధ్యరైల్వేలు సంయుక్తంగా లైను నిర్మాణం పూర్తిచేశాయి. సత్తుపల్లి నుంచి కొత్తగూడేనికి ఈ లైను ద్వారా బొగ్గు రవాణా సాగుతోంది.సత్తుపల్లి నుంచి ఇప్పుడు చింతలపూడి, టి.నర్సాపురం, జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం మండలాల మీదుగా కొవ్వూరుకు రైల్వేలైను వేయనున్నారు. తెలంగాణ ప్రతిపాదనల ప్రకారం చూస్తే సత్తుపల్లి, దమ్మపేట, అశ్వారావుపేట, జీలుగుమిల్లి, జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం మండలాల మీదుగా లైను వెళ్లనుంది.హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లేందుకు ప్రస్తుతం ఉన్న వయా విజయవాడ లైనుకు ప్రత్యామ్నాయంగా దగ్గరలైను కోసం రైల్వేశాఖ అన్వేషిస్తున్న నేపథ్యంలో గ్రీన్‌ఫీల్డ్ హైవేకు అనుసంధానంగా నిర్మాణం జరిగే సూచనలు కనిపిస్తున్నాయి.ఈ మార్గం ద్వారా హైదరాబాద్ - విశాఖల మధ్య 90 కి.మీ.దూరం తగ్గనుంది. లైను ఎటు నిర్మించినా, జిల్లా మీదుగా వెళ్లడం తప్పనిసరి కావడంతో, ఉమ్మడి జిల్లాలో మరో రైల్వేలైను ఏర్పడటం ఖాయంగా కనిపిస్తోంది.

# ఉద్యోగం వద్దనుకున్న ఐఐటీ ఇంజనీర్లు.. నెలకు రూ.80 లక్షల సంపాదన, సక్సెస్



అమరావతి: నేటి కాలంలో యువత ఐఐటీ, ఐఐఎం వంటి ప్రఖ్యాత విశ్వవిద్యాలయాల్లో చదువు పూర్తి చేసిన తర్వాత ఫ్యాన్సీ జాబ్ ఆఫర్స్ వచ్చినప్పటికీ వాటిని వదులుకుంటున్నారు.తమలోని వ్యాపార ఆలోచనలకు జీవం పోసేందుకు కృషి చేస్తూ విజయవంతంగా ముందుకు సాగుతున్నాయి. అలా స్టార్టప్ కల్చర్ అన్ని రంగాల్లోని కొత్త వ్యాపార అవకాశాలను టెక్నాలజీ ద్వారా ట్యాప్ చేసేందుకు నేటి యువత ఎక్కువగా ఆసక్తి చూపుతోంది.ఇప్పుడు మనం మాట్లాడుకోబోతున్నది ల్యాండ్ క్రాఫ్ట్ ఆగ్రో సంస్థ సక్సెస్ స్టోరీ గురించే. దీనిని స్థాపించింది ఐఐటీ బంబేలో స్నేహితులైన మయాంక్ గుప్తా, లలిత్ ఝువార్. వాస్తవానికి మహారాష్ట్రలోని పశ్చిమ బెల్ట్, కొల్హాపూర్ జిల్లా బెల్లం, పాదరక్షలు, పర్యాటక ప్రదేశాలకు ప్రసిద్ధి చెందింది. కానీ ఇప్పుడు ఈ ప్రాంతం సేంద్రియంగా పండించిన విదేశీ కూరగాయలకు ప్రసిద్ధి చెందింది. ఈ క్రమంలో అక్వాపోనింగ్, హైడ్రోపోనింగ్ వంటి సాంకేతికతలతో దాదాపు 50 ఎకరాల విస్తీర్ణంలో కూరగాయలను పండించటమే. ఇక్కడ పాలకూర నుంచి పుట్టగొడుకుల వరకు దాదాపు 40 వివిధ రకాల దేశీయ, విదేశీ ఆకుకూరలను ల్యాండ్ క్రాఫ్ట్ ఆగ్రో పేరుతో స్నేహితులు పండిస్తున్నారు.మయాంక్ గుప్తా, లలిత్ ఝువార్ అనే ఇద్దరు స్నేహితులు ఐఐటీలో ఇంజనీరింగ్ చదువుతున్నారు. మయాంక్ జిలింగో అనే కంపెనీని స్థాపించి 2012-2018 వరకు ఆగ్నేయాసియా అంతటా పర్యటించారు. లలిత్ 2011లో తన కుటుంబం టెక్స్‌టైల్ అండ్ రియల్ ఎస్టేట్ వ్యాపారాల్లో చేరాడు. 2018లో మయాంక్ ఇంటికి తిరిగి వచ్చేశాడు. ఆ సమయంలోనే సేంద్రియ పద్ధతుల్లో పండించిన తాజా కూరగాయలను విక్రయించటాని ఇకామర్స్ ప్లాట్‌ఫారమ్ ప్రారంభించాలనే ఆలోచనను లలిత్‌తో చర్చించాడు. కొంత రీసెర్చ్ తర్వాత ఈ ఆలోచన సక్సెస్ కాదని వారు గ్రహించారు. ఈ క్రమంలో నాణ్యమైన సేంద్రియంగా పండించిన విదేశీ కూరగాయల రైతులు చాలా తక్కువగా ఉన్నారని వారు గుర్తించినట్లు మయాంక్ పేర్కొన్నాడు.వినియోగదారులు, రైతుల మధ్య వారధిగా మారాలనుకున్నప్పటికీ చాలా తక్కువ మంది నాణ్యమైన ఉత్పత్తిదారులు మార్కెట్లో ఉన్నట్లు వారు గ్రహించారు. దీంతో వారిద్దరూ విదేశీ కూరగాయలను సొంతంగా పండించి విక్రయించాలని నిర్ణయించుకున్నారు. ఇందుకోసం అవసరమైన నీరు, వాతావరణం, నేల వంటి వాటిని ఏర్పాటు చేసుకున్నారు. తమకు వ్యవసాయంలో ఎలాంటి ముందస్తు అనుభవం లేనప్పటికీ ఏప్రిల్ 2019లో మిత్రులిద్దరూ కలిసి కొల్హాపూర్ నగరానికి 30 కిలోమీటర్ల దూరంలోని ఇచల్‌కరంజిలో ల్యాండ్‌క్రాఫ్ట్ ఆగ్రోను ఏర్పాటు చేశారు. ల్యాండ్‌క్రాఫ్ట్ 20 ఎకరాల హైడ్రోపోనిక్స్, 3 ఎకరాల ఆక్వాపోనిక్స్ పొలాలలో 40 రకాల కూరగాయలను పండిస్తుంది. కూరగాయల సాగు కోసం 100 ఎకరాల భూమిని పాలీ హౌస్‌లుగా మార్చేందుకు దాదాపు 150 మంది రైతులకు శిక్షణ ఇచ్చారు. ప్రస్తుతం వారు తమ కూరగాయలు ట్రూగానిక్ బ్రాండ్ పేరుతో విక్రయిస్తున్నారు.ప్రస్తుతం ఈ స్టార్టప్ కంపెనీ నెల వ్యాపార టర్నోవర్ దాదాపు రూ.80 లక్షల కంటే ఎక్కువగా ఉంది. తొలినాళ్లలో తమకు వ్యవసాయంపై పట్టులేకపోవటం వల్ల కొన్ని తప్పులు చేశామని, అయితే వాటి నుంచి వేగంగా నేర్చుకుని ముందుకు సాగినట్లు ఈ మిత్రులు చెబుతున్నారు. ఈ క్రమంలో తాము చాలా పరిశోధనలను యాక్సెస్ చేశామని, తప్పులను సరిదిద్దుకోవటానికి సలహాదారులు, నిపుణులను సంప్రదించినట్లు వారు వెల్లడించారు. అలా సేంద్రియ పద్ధతుల్లో ఆహారాన్ని పండించటం నేర్చుకున్నట్లు తెలిపారు. ఇది వారికి కరోనా సమయంలో ప్రజలు మంచి ఆహారాలవైపు మరలటంతో మరింత సహాయం చేసిందన్నారు. రానున్న కాలంలో మరింత మంది రైతులతో కాంట్రాక్ట్ ఫార్మింగ్ కోసం చేర్చుకోవటంతో పాటు అనేక నగరాలకు చేరుకోవటానికి లాజిస్టిక్స్ మెరుగుపరుచుకునే పనిలో ఉన్నట్లు వారు చెబుతున్నారు.

# జమిలి ఎన్నికలపై తాజా అప్ డేట్ ఇదే



న్యూఢిల్లీ : జమిలి ఎన్నికలకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లే కనిపిస్తుంది. 2027 నాటికి దేశ వ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించినట్లు సమాచారం.జమిలి ఎన్నికలకు సంబంధించి ఇప్పటికే రామ్ నాథ్ కోవింద్ ఇచ్చిన కమిటీ నివేదికను కేంద్ర మంత్రి వర్గం ఆమోదించింది. వచ్చే లోక్ సభ సమావేశాల్లో ఈ జమిలీ ఎన్నికలపై బిల్లు పెట్టే అవకాశముందని తెలిసింది. జమిలి ఎన్నికలను నిర్వహించాలని ప్రధాని నరేంద్ర మోదీ పట్టుదలతో ఉన్నారు. అంతే కాదు మరోసారి బీజేపీని కేంద్రంలో అధికారంలోకి తీసుకు రావాలని భావిస్తున్నారు.జనగణన కూడా...మరోవైపు దేశ వ్యాప్తంగా జనగణన కూడా చేయాలని, దానిని వేగవంతంగా పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని చెబుతున్నారు. 2025 నుంచి జనాభా లెక్కల సేకరణకు సిద్ధమయింది. 2026 నాటికల్లా జనగణను దేశ వ్యాప్తంగా పూర్తి చేయడమే కాకుండా పార్లమెంటు సభ్యుల సంఖ్యను కూడా పెంచేలా నిర్ణయం తీసుకోనున్నారు. ఈ లెక్క ప్రకారం దక్షిణాదిన లోక్‌సభ స్థానాలు తగ్గుతుండగా, ఉత్తర భారతదేశంలో సీట్ల సంఖ్య పెరిగే అవకాశముంది. జనగణన పూర్తయి, పార్లమెంటు నియోజకవర్గాల విభజన జరిగిన తర్వాత 2027 నాటికి జమిలి ఎన్నికలకు వెళ్లాలన్న నిర్ణయంతో కేంద్ర ప్రభుత్వం ఉంది.

# అమెరికాలో మంత్రి లోకేశ్ పర్యటన.. టెస్లా, పెరోట్ గ్రూప్ ప్రతినిధులతో భేటీ



అమరావతి: ఏపీ మంత్రి నారా లోకేశ్ అమెరికా పర్యటన కొనసాగుతోంది. పెరోట్, టెస్లా సంస్థల ప్రతినిధులతో మంత్రి సమావేశమయ్యారు.ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆయా సంస్థలను ఆహ్వానించారు.పెరోట్ గ్రూప్ అండ్ హిల్‌వుడ్ డెవలప్‌మెంట్ ఛైర్మన్ రాస్ పెరోట్ జూనియర్‌తో లోకేశ్ భేటీ అయ్యారు. రాష్ట్రంలో ఏవియేషన్, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టాలని కోరారు. అలయెన్స్ టెక్సాస్ తరహా ప్రాజెక్టులకు ఏపీ తీరప్రాంతం అనుకూలమని ఆయనకు వివరించారు. ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతో రాష్ట్రంలో పోర్టులు, హైవేలు, పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు. దీనిపై రాస్ పెరోట్ సానుకూలంగా స్పందించారు.

**అనంతపురంలో 'టెస్లా' యూనిట్లు ఏర్పాటు చేయండి..**

మరోవైపు ఎలక్ట్రిక్ వాహనాల తయారీ రంగంలో అగ్రగామిగా ఉన్న 'టెస్లా' సంస్థ సీఎఫ్‌వో వైభవ్ తనేజాతోనూ లోకేశ్ భేటీ అయ్యారు. ఆస్టిన్‌లోని టెస్లా కేంద్ర కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీల తయారీ యూనిట్ల ఏర్పాటుకు అనంతపురం జిల్లా వ్యూహాత్మక ప్రదేశంగా ఉంటుందని వివరించారు. 2029 నాటికి ఏపీలో 72 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన విద్యుదుత్పత్తిని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని.. దీనికి టెస్లా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఎలక్ట్రిక్ వాహనాలు, క్లీన్ ఎనర్జీ సొల్యూషన్స్, బ్యాటరీ స్టోరేజీలో టెస్లా గ్లోబల్ లీడర్‌గా ఉందని వైభవ్ తనేజా తెలిపారు. రాష్ట్రంలో సౌరశక్తి వ్యవస్థలు, స్మార్ట్‌సిటీలు, గ్రామీణ విద్యుదీకరణకు సౌర ఫలకాల అమర్చడంలో భాగస్వామ్యం కావాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఈవీ ఛార్జింగ్ నెట్‌వర్క్ అభివృద్ధి, సూపర్ ఛార్జింగ్ టెక్నాలజీ అమల్లోనూ పాలుపంచుకోవాలని కోరారు. రాష్ట్రంలో టెక్నాలజీ పార్కులు ఏర్పాటు చేయాలని టెస్లా సీఎఫ్‌వోకు మంత్రి విజ్ఞప్తి చేశారు.

# Tata-Airbus plant: Why India's first private facility for military aircraft is significant

marks an important day in India's defence-producing capabilities. Prime Minister Narendra Modi and his Spanish counterpart Pedro Sanchez have inaugurated the Final Assembly Line (FAL) plant of the C295 medium-lift tactical transport aircraft for the Indian Air Force in Vadodara, Gujarat.The facility in Vadodara will be India's first private military transport aircraft production plant, a partnership between Tata Advanced System Limited (TASL) and Airbus Defence and Space (Airbus DS).Notably, PM Modi laid the foundation stone for the Vadodara final assembly line in October 2022.Defence Minister Rajnath Singh, present at the event, hailed the project as a "very special day" for India's aerospace sector, stating, "The C-295 project is a huge accomplishment for the Indian private industry as it is the first project of its kind in which a complete military aircraft will be manufactured in India by a private company."

PM Modi hails Tata-Airbus plant

At the unveiling of the plant, PM Narendra Modi hailed ties between India and Spain, saying that "from today we are giving a new direction to the partnership between India and Spain." He added that "the facility will not only strengthen India-Spain relations but will also empower the Make in India, Make for the World mission".According to PM Modi, the plant is a reflection of India's new work culture. "Today it is visible here at what speed India is working, from the idea of any scheme to education. The construction of this factory started only in the month of October two years ago. Today, in the month of October, this factory is now ready for the production of aircraft," PM Modi said.PM Modi also mentioned the late Ratan Tata in his speech. "Recently, we lost the country's great son Ratan Tata ji. If he had been among us today, he would have been happy, but wherever his soul is, he would be happy."Prime Minister Narendra Modi, and his Spanish counterpart Pedro Sanchez wave to greet people from a vehicle in Vadodara. APIncidentally, the Tata-Airbus plant in Vadodara was originally envisioned by Ratan Tata himself. This was highlighted by Tata Sons Chairman N Chandrasekaran who said at the event, "I will fail in my duty if I forget to mention that this project was originally conceived more than a decade ago, in 2012, by the then Tata Sons Chairman, Ratan Tata Ji, who led the whole concept to build a relationship with Airbus and created this partnership with Airbus and laid the foundation stone for this opportunity. So I would like to remember him for his visionary leadership in this very path-breaking initiative. It is a historic moment not only for the Tata Group but also for India... "Manufacturing the C-295 aircraftThe Vadodara plant will see India manufacture the all-important C-295 aircraft that will replace the Indian Air Force's ageingAvro-748 planes. In 2021, the Ministry of Defence signed a Rs 21,935-crore agreement with Airbus Defence and Space SA, Spain to supply 56 C-295 transport aircraft to the Indian Air Force.As per the agreement signed, 16 planes will be delivered fully assembled from Spain, while the remaining 40 are to be assembled in India at the new Tata facility in Vadodara. According to officials, the first aircraft produced locally in Vadodara will be completed by September 2026, with all 40 units scheduled for delivery by August 2031.The C-295 transport aircraft pictured after it was formally inducted into the Indian Air Force at the Hindon Air Force Station in Ghaziabad. The Vadodara plant will see the assembly of 40 aircraft. ReutersThe facility in Vadodara will not only assemble the aircraft, said officials, but is also expected to handle the complete production lifecycle, from component manufacturing to assembly, testing, and final delivery. An official from the PM's office said that it would be a "complete ecosystem from manufacture to assembly, test and qualification, to delivery and maintenance of the complete lifecycle of the aircraft."With this plant, India's atmanirbharta (self-dependence) in the defence sector will be realised, said officials. Notably, India has been focusing on becoming more self-dependent in defence manufacturing - in 2019, the Stockholm International Peace Research Institute (SIPRI) ranked India among the top 25 arms exporters worldwide for the first time, placing the country at the 23rd position. India's defence exports have also seen a surge from Rs 686 crore in 2013-14 to an impressive Rs 21,083 crore in 2023-24.

Importance of the Vadodara plant

The Tata plant in Vadodara is a big deal for India's defence manufacturing capabilities. According to an Economic Times report, of the estimated 14,000 parts in each C-295 aircraft, nearly 13,000 are expected to be produced in India. Experts note that this will help build the future of India's aerospace assembly.Moreover,



the Vadodara plant will create a wave of employment. The Tata-Airbus collaboration is expected to directly create over 3,000 jobs and support another 15,000 indirect jobs. Additionally, the assembly of each aircraft will need over one million hours of labour effort from Tata Advanced Systems Limited and its suppliers. This will not only boost employment but also the local economy. It will also spawn a skilled workforce, which will serve the country's macroeconomics. The plant in Vadodara will also spawn an ecosystem of small businesses in the region. Think taxi vendors, chaiwallas, small eateries, mobile kiosks, cleaners and security people.The plant in Vadodara will also promote the growth of other companies. Officials note that this initiative will promote the growth of ancillary sectors, including those involved in manufacturing components and providing services.The Tata-Airbus plant at Vadodara will also help reduce India's dependence on Defence Research and Development Organisation (DRDO) to design, develop, test, and certify any hardware platform.All in all, the Tata-Airbus C295 project in Vadodara represents a huge shift in India's defence manufacturing landscape. With the focus on self-reliance, job creation and strengthening of local industries, it will change everything for India's aerospace sector and national defence.

# Get your Ayushman Bharat Card in just a few hours: How to apply and the benefits you'll receive

With the Ayushman Bharat Card, you can access up to ?5 lakh worth of free medical treatment. This benefit is available in both government and private hospitals.If you apply online, you can receive your card within a day.The Indian government has taken several initiatives for the welfare of its citizens, and the Ayushman Bharat Card is a crucial one for public health protection. Over the past few years, many people in India have benefited from this card.However, many still don't know how to apply for an Ayushman Bharat Card, who is eligible, and what benefits it offers. This guide will cover all these aspects, so read on to understand everything about this card.

**Ayushman Bharat Card under PMJAY**

Many people in India cannot afford high premiums for health insurance. To ensure that such individuals receive proper medical care, the Indian government introduced the PM Jan Arogya Yojana (PMJAY). Under this scheme, beneficiaries can receive up to ?5 lakh of free medical treatment across the country. Notably, you can use this scheme's benefits in both government and private hospitals.Beneficiaries eligible for the PMJAY can get an Ayushman Card, which enables them to access free medical care for themselves or their family members.Now, the question is how to apply for this card, how to avail of its




benefits, and what are the eligibility criteria for this card.

**How to Apply for Ayushman Bharat Card**

You can apply for this card online from the comfort of your home. If the application is error-free, it will be approved within 24 hours, and you can receive your card within a day.

**Benefits of the Ayushman Bharat Card**


The Ayushman Bharat scheme currently covers 1,949 medical procedures, including 27 treatments for diseases like general illnesses, surgeries, cancer, and cardiology.In addition, services like hospital care, medications, diagnostic services (three days before admission), post-discharge medication for 15 days, food, and accommodation are also provided free of charge to beneficiaries.If a person is admitted to a hospital due to mental health issues like Alzheimer's or dementia, they can also receive benefits under this scheme.One of the most important aspects to note is that with the Ayushman Card, a person residing in India can receive free treatment worth up to ?5 lakh at any registered Ayushman Bharat hospital.

**Steps to Apply for the Ayushman Bharat Card**

Visit the official Ayushman Bharat Yojana website.Click on the "Am I eligible?" option at the top of the screen.A new page will open, where you will need to verify your mobile number and fill in the captcha. Select the login option and then click on "Find Beneficiary."Next, choose your state and select the PMJAY scheme. Enter the required details, such as your family ID from your ration card, Aadhaar card number, and location (rural or urban).If you provide details from your Aadhaar card or ration card, your family details will be displayed on the screen. Select the name of the person for whom you wish to create the Ayushman Card and verify their information. Choose the Aadhaar option and verify through OTP. After verifying the OTP, you will see the authentication page. Submit your application for the Ayushman Card.On the new page, select the e-KYC option.For e-KYC, provide your Aadhaar number and OTP received on your mobile number.After completing e-KYC, upload your passport-sized photo.Fill in the necessary details like your mobile number, relationship, PIN code, state, district, village, or city.This completes your application process for creating the Ayushman Card.By following these steps, you can apply for the Ayushman Bharat Card and access the extensive benefits it offers.

# World's largest concert was attended by 35 lakh people

Diljit Dosanjh's Dil-Luminati Tour in India has finally kicked off. The first day, first concert took place in the nation's capital, Delhi, on October 26, 2024, at the Jawaharlal Nehru Stadium.The sight of the stadium was a spectacle to behold as it was jam-packed with fans. However, did you know that even before Diljit's tour, another concert 100 times larger than Diljit's took place in the '90s?In December 1994, Rio de Janeiro's Copacabana Beach set the stage for a massive New Year's Eve celebration. Known for hosting grand events with international artists, the city attracts enormous crowds with free entry and no restrictions on food or alcohol, creating a carnival-like atmosphere. On December 31, 1994, Rod Stewart performed at Copacabana, breaking records with an astounding 3.5 million attendees a crowd larger than the population of many neighbouring cities.Three years later,



French musician Jean-Michel Jarre matched this record with his performance at the Oxygene concert in Moscow, which drew more than 3.5 million attendees. These two events remain the largest in history, towering over Diljit's mega Delhi concert.

The largest ticketed concerts in the world

The only way for millions to attend such concerts is with free tickets. When concert tickets are expensive, attendance often drops. The largest ticketed concert on record was held by Italian artist Vasco Rossi, attracting 225,000 fans at his Modena Park show in 2017. In India, the biggest ticketed concerts have seen Justin Bieber's in Mumbai in 2021 and Diljit Dosanjh's in 2023, each drawing a crowd of 50,000 attendees.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM




రాయల్ స్పోర్ట్స్

# రుతురాజ్‌కు నో ఛాన్స్.. మీరేం చేస్తున్నారో తెలుసా?: సెలక్షన్ కమిటీపై క్రిష్ విమర్శలు



ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల సిరీస్ కోసం ప్రకటించిన స్క్వాడ్‌లో రుతురాజ్ గైక్వాడ్‌కు ఛాన్స్ రాలేదు. ఇప్పటికే సోషల్ మీడియాలో బీసీసీఐ సెలక్షన్ కమిటీపై ట్రోలింగ్ మొదలైంది.అతడు 'యెల్లో జెర్సీ' వేసుకోవడం వల్లే ఎంపిక చేయలేదని కామెంట్లు చేశారు. ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు రుతురాజ్ కెప్టెన్ అన్న సంగతి తెలిసిందే. తాజాగా రుతురాజ్‌ను సెలక్ట్ చేయకపోవడంపై మాజీ క్రికెటర్ క్రిష్ణమాచారి శ్రీకాంత్ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. ఆసీస్ %ూ%తో మ్యాచ్‌లకు జట్టును నడిపించే రుతురాజ్ ప్రధాన టీమ్‌లో చోటు దక్కించుకోలేకపోవడం ఆశ్చర్యంగా ఉందని క్రిష్ వ్యాఖ్యానించాడు. అదేవిధంగా యువ పేసర్ మయాంక్ యాదవ్ విషయంలోనూ బీసీసీఐ తీరుపై స్పందించాడు."భారత క్రికెట్‌లో అసలేం జరుగుతుందో అర్థంకావడం లేదు. మయాంక్ యాదవ్ నెట్స్‌లో కొన్ని ఓవర్లపాటు బౌలింగ్ వేస్తున్నాడని చెప్పారు. తీరా, జట్టు ప్రకటన సమయంలో మాత్రం శివమ్ దూబె, రియాన్ పరాగ్ మాదిరిగా ఫిట్‌గా లేడని ప్రకటించారు. ఇక రుతురాజ్ విషయంలో ఏం చేస్తున్నారో మీకైనా తెలుసా? పాపం అతడికైనా ఎందుకు ఎంపిక కావడం లేదో తెలియదు. పొట్టి ఫార్మాట్‌లో సెంచరీ కొట్టిన వెంటనే టీ20ల్లోకి తీసుకున్నారు. కానీ, ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో శతకాలు చేసినా టెస్టుల్లో మాత్రం అవకాశం రాలేదు. భారీగా పరుగులు చేసినా అవకాశం రాకపోతే ఇంకేం చేయాలి? దేశవాళీ క్రికెట్‌లో సెంచరీలు సాధించిన అభిమన్యు ఈశ్వరన్‌ను తీసుకోవడం మంచి నిర్ణయమే. కానీ, రుతురాజ్‌ను పక్కనపెట్టడంలో లాజిక్ ఏంటో కూడా చెప్పాలి. ఎందుకు అతడి కెరీర్‌తో ఆడుకుంటున్నారు? అతడి నుంచి ఇంకేం ఆశిస్తున్నారో తెలియాలి. మీ వద్దనున్న ప్రణాళిక ఏంటి? ప్రత్యర్థిపై రోజంతా హిట్టింగ్ చేయగల సత్తా ఉన్న బ్యాటర్. కానీ, అంతర్జాతీయ క్రికెట్‌కు వచ్చేసరికి మీరు పక్కన పెట్టేస్తున్నారు. అతడికి కేవలం రెస్టాఫ్ ఇండియా లేదా ఇండియా %ూ% తరఫున మాత్రమే అవకాశం ఇస్తారు" అని క్రిష్ వ్యాఖ్యానించాడు. రుతురాజ్‌ను ఆసీస్‌తో టెస్టు సిరీస్‌తోపాటు దక్షిణాఫ్రికా పర్యటనకూ ఎంపిక చేయలేదు. సఫారీ జట్టుతో భారత్ టీ20 సిరీస్ ఆడనుంది.

**కోచ్‌గా వీవీఎస్ లక్ష్మణ్‌కు అవకాశం!**

భారత్ నవంబర్ నెలలో దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా పర్యటనలకు వెళ్లనుంది. ఆసీస్-ూతో భారత్-ూ అనధికారిక టెస్టు ఆడనుంది. మరోవైపు కివీస్‌తో చివరి టెస్టు కూడా నవంబర్ 1 నుంచి ప్రారంభం కానుంది. సఫారీ జట్టుతో నవంబర్ 6 నుంచి టీ20 సిరీస్ మొదలుకానుంది. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ బిజీగా ఉంటాడు. ఈక్రమంలో యువ జట్టుతో దక్షిణాఫ్రికా పర్యటనకు వీవీఎస్ లక్ష్మణ్‌ను కోచ్‌గా పంపించేందుకు బీసీసీఐ ఆలోచన చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. గతంలో రాహుల్ ద్రవిడ్ ప్రధాన కోచ్‌గా ఉన్నప్పుడు.. లక్ష్మణ్ ఇలాంటి బాధ్యతలు నిర్వర్తించిన సంగతి తెలిసిందే.

# ఆసీస్‌పై ఆడటం నా చిన్నప్పటి కల.. గంభీర్ సూచనదే: నితీశ్‌కుమార్




ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల సిరీస్‌కు నితీశ్‌కుమార్ రెడ్డి ఎంపికైన సంగతి తెలిసిందే. పేస్ ఆల్‌రౌండర్ లోటును భర్తీ చేయాలనే ఉద్దేశంతో బీసీసీఐ నితీశ్ వైపు మొగ్గుచూపింది.ఈక్రమంలో తనకు ఆడే అవకాశం వస్తే 'బెస్ట్ ఆల్‌రౌండర్' నాణ్యమైన ప్రదర్శన ఇచ్చేందుకు ప్రయత్నిస్తానని వెల్లడించాడు. తాజాగా హిందూస్థాన్ టైమ్స్‌తో ప్రత్యేకంగా సంభాషించిన నితీశ్.. ఆసీస్‌పై ఆడాలనేది చిన్నప్పటి కల అని పేర్కొన్నాడు. గౌతమ్ గంభీర్, హార్దిక్ పాండ్య ఇచ్చిన కీలక సూచనలపైనా స్పందించాడు. ఎస్ఆర్‌హెచ్‌లో పాట్ కమిన్స్ నాయకత్వంలో ఆడిన తెలుగు కుర్రాడు ఇప్పుడు అతడికి వ్యతిరేకంగా బరిలోకి దిగేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాడు."ప్రతి క్రికెటర్‌కు తమ దేశం తరఫున టెస్టు క్రికెట్ ఆడటం గౌరవంగా భావిస్తాడు. ఇప్పుడు నాకు అలాంటి అవకాశం రానుండటం ఆనందంగా ఉంది. 2024లో ప్రతిదీ మంచే జరుగుతోంది. తప్పకుండా మంచి ఆల్‌రౌండర్‌గా రాణిస్తాననే నమ్మకం ఉంది. ఆసీస్ వంటి జట్టుతో ఆడటం ఎప్పుడూ సవాలే. నాకు అక్కడి పరిస్థితులపై అవగాహన ఉంది. నాకైతే చిన్నప్పటినుంచి ఆసీస్‌పై ఆడాలని కల ఉండేది. ఇప్పుడు అది నెరవేరుతుందని అనుకుంటున్నా. ఇప్పుడు ఇండియా-%ూ% జట్టుతో ఉన్నా. ఈ మ్యాచ్‌పైనే దృష్టిపెట్టా. ఆసీస్ కెప్టెన్ పాట్ కమిన్స్ నాయకత్వంలో ఎస్ఆర్‌హెచ్‌లో ఆడా. ఇప్పుడు అతడికి వ్యతిరేకంగా బరిలోకి దిగాల్సిఉంటుంది. ఆ అనుభవం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నా" అని నితీశ్ తెలిపాడు.

**అలా ఆడొద్దని సూచించాడు..**


"బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్‌లో అరంగేట్రం చేసిన నేను రివర్స్ స్వీప్ షాట్ కొట్టా. దానికి డీఆర్ఎస్‌ను ప్రత్యర్థి జట్టు తీసుకుంది. కానీ, నాటౌట్‌గా తేలా. అయితే, కోచ్ గౌతమ్ గంభీర్ కీలక సూచనలు చేశాడు. 'నీకు మంచి పవర్ ఉంది. సులువుగానే బౌండరీలు కొట్టగలవు. రివర్స్ స్వీప్ చేయాల్సిన అవసరం లేదు. ఇలాంటి పిచ్ మీద రిస్క్ తీసుకున్నట్లు అవుతుంది' అని చెప్పి నా బలం ఏంటో తెలియజేశాడు. మాట" అని నితీశ్ వ్యాఖ్యానించాడు.

# మినీ డ్రెస్సులో దేవియాని.. వ్వాటే లుక్!




దేవియాని శర్మ ప్రస్తుతం సోషల్ మీడియాలో నెటిజన్లను ఆకట్టుకుంటున్న ఈ బ్యూటీ ఎప్పటికప్పుడు సరికొత్తగా కనిపిస్తోంది. తన కెరీర్‌ను వెబ్ సిరీస్‌ల ద్వారా ప్రారంభించిన దేవియాని, తొలి అడుగులనే ఆసక్తికరమైన పాత్రలతో ప్రేక్షకుల మదిని గెలుచుకుంది. తెలుగు వెబ్ సిరీస్ 'అనగనగా'లో చేసిన పాత్రతో తన ప్రతిభను నిరూపించుకుని, తెలుగులో మంచి గుర్తింపు సంపాదించుకుంది. తర్వాత 'ఇన్ ది నేమ్ ఆఫ్ ది గాడ్' అనే వెబ్ సిరీస్‌తోనూ అలరించింది.వెబ్ సిరీస్‌లతోనే కాకుండా సినిమాల్లోనూ సక్సెస్‌ను సాధించేందుకు దేవియాని శర్మ ప్రయత్నాలు చేస్తోంది. 'సైతాన్' వెబ్ సిరీస్‌లో వైలెంట్ రోల్‌తో పాటు, 'సేవ్ ది టైగర్స్'లో మోడ్రన్ హౌస్ వైఫ్ పాత్రలో తన నటనతో విభిన్న కేరెక్టరైజేషన్‌ను చూపించింది. ఇవి దేవియాని శర్మకు తాను ఎలాంటి పాత్రను అయినా సరే నెరవేర్చగల దిశగా ఉన్నటువంటి గుర్తింపును తెచ్చాయి. ఈ రెండు సిరీస్‌లు తెలుగు ప్రేక్షకులలో ఆమెకు ప్రత్యేకమైన ఫ్యాన్ ఫాలోయింగ్‌ను అందించాయి.ఇప్పుడు సోషల్ మీడియాలో తన గ్లామర్ ఫోటోషూట్లతోను అభిమానులను ఆకర్షిస్తోంది. తాజాగా పింక్ కలర్ మినీ డ్రెస్సులో ఉన్న ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన దేవియాని అందంతో పాటు అభినయంతో కూడా టాలీవుడ్ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తోంది. చక్కటి కళ్లతో, స్టైలిష్ లుక్స్‌తో దేవియాని అభిమానులను మరింతగా ఆకట్టుకుంటోంది.ఈ ఫోటోలలో ఆమె తన అందాన్ని హైలెట్ చేస్తూ, తన బోల్డ్ స్టైల్‌ను ఫ్యాన్స్‌కు చూపించింది. సోషల్ మీడియా ద్వారా తమ ఫాలోవర్స్‌తో నిత్యం కనెక్ట్ అవుతూ, తన తాజా ఫోటోలతో వారిని అలరిస్తుంది. కమర్షియల్ హిరోయిన్‌గా తన స్థానాన్ని స్థిరపరచుకోవాలనే లక్ష్యంతో ఉన్న దేవియాని శర్మ, సిల్వర్ స్క్రీన్‌పై పెద్ద స్థాయిలో విజయాన్ని అందుకోవాలని కోరుకుంటోంది. మరి ఆమెకు ఎలాంటి అవకాశాలు వస్తాయో చూడాలి.

# సూర్య వారసుడు సినిమాల్లోకి...!



తమిళ్ స్టార్ హీరో సూర్య హీరోగా శివ దర్శకత్వంలో రూపొందిన 'కంగువా' సినిమా ప్రమోషన్ కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. సినిమా ప్రమోషన్‌లో భాగంగా సూర్య గత రెండు మూడు రోజులుగా హైదరాబాద్‌లో మకాం వేసి ప్రత్యేక ఇంటర్వ్యూలు, టాక్ షోలు, రియాల్టీ షోల్లో పాల్గొంటున్నారు. తాజాగా ఒక తెలుగు మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. సూర్య సినిమా గురించే కాకుండా పలు వ్యక్తిగత విషయాల గురించి ఆ ఇంటర్వ్యూలో మాట్లాడారు. కంగువా సినిమా కోసం దాదాపు మూడు సంవత్సరాల పాటు ప్రతి ఒక్కరం కష్టపడ్డాం. తప్పకుండా అందుకు తగ్గట్టుగా సినిమా ఉంటుందని ఆయన చెప్పుకొచ్చారు.సినిమా ఇండస్ట్రీలో వారసత్వంగా వచ్చిన సూర్య తన తనయుడిని హీరోగా పరిచయం చేస్తారా అనే ప్రశ్న మీడియా సమావేశంలో ఎదుర్కొన్నారు. తండ్రి గుర్తింపుతో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన సూర్య అతి తక్కువ సమయంలోనే తనకంటూ ప్రత్యేక ఇమేజ్‌ను సొంతం చేసుకున్నారు. అంతే కాకుండా హీరోగా తమిళనాటనే కాకుండా తెలుగు రాష్ట్రాల్లోనూ మంచి క్రేజ్‌ను దక్కించుకున్నారు. ఆయన నటించే ప్రతి సినిమా తమిళ్ తో పాటు తెలుగులోనూ విడుదల అవుతూ మంచి విజయాన్ని సొంతం చేసుకుంటున్నాయి. సూర్య నటనపై మొదటి నుంచి ఆసక్తి కనబర్చలేదట. చదువు పూర్తి అయిన వెంటనే మూడు సంవత్సరాల పాటు గార్మెంట్ ఫ్యాక్టరీలో పని చేశాడు.తన ఫ్యూచర్ మొత్తం గార్మెంట్ ఫ్యాక్టరీలోనే అనుకున్న సూర్యకు అనూహ్యంగా సినిమాల్లో నటించే అవకాశం దక్కింది. అనుకోకుండా సినిమాల్లోకి వచ్చిన నేను ప్రతి విషయంలోనూ కష్టపడ్డాను. అందుకే ప్రేక్షకులు అభిమానులు నన్ను ఆధరిస్తున్నారనే అభిప్రాయంను వ్యక్తం చేశారు. మీ కొడుకు దేవ్ సినిమాల్లోకి వస్తాడా అంటూ ప్రశ్నించిన సమయంలో సూర్య స్పందిస్తూ... ప్రస్తుతం దేవ్ 9వ తరగతి చదువుతున్నాడు. అతడి చదువు పూర్తి అవ్వడానికే చాలా సమయం పడుతుంది. ప్రస్తుతం చదువుతో పాటు ఆటల్లోనూ ముందు ఉంటున్నాడు. భవిష్యత్తులో ఏ రంగంను ఎంచుకున్నా తన పూర్తి మద్దతు, సహకారం ఉంటుందని సూర్య చెప్పుకొచ్చారు. ప్రస్తుతానికి దేవ్ ఏ రంగం వైపు అడుగులు వేస్తాడు అనేది చెప్పలేను అన్నారు.సూర్య కంగువా సినిమా విషయానికి వస్తే కోలీవుడ్ లో రూపొందిన అతి భారీ చిత్రాల్లో ఇది ఒకటి. ఆ మధ్య కాలంలో వరుసగా సినిమాలు చేసిన సూర్య గ్యాప్ తీసుకుని ఈ సినిమాతో రాబోతున్నారు. కమర్షియల్ సినిమాలను అందించిన శివ ఈ సినిమాని విభిన్నమైన కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. దిశా పటానీ హీరోయిన్‌గా నటించిన ఈ సినిమాలో సూర్య రెండు విభిన్నమైన పాత్రల్లో కనిపించబోతున్నారు. సినిమా టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్ తో ఉంటుందని అంటున్నారు. తమిళ బాహుబలి అంటూ, మొదటి వెయ్యి కోట్ల తమిళ సినిమా అంటూ కంగువా గురించి తమిళ ఆడియన్స్ చాలా నమ్మకంగా ఉన్నారు. మరి సినిమా స్థాయిలో ఉంటుందా అనేది నవంబర్ 14న సినిమా విడుదల అయ్యే వరకు వెయిట్ చేయాల్సిందే.

# పుష్ప 2.. ప్రతి 10 నిమిషాలకు ఓసారి..



టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్ప-2పై సినీ ప్రియులతో పాటు అభిమానుల్లో అంచనాలు ఎలాంటి రేంజ్ లో ఉన్నాయో అందరికీ తెలిసిందే. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న మూవీ కోసం అంతా ఈగర్ గా వెయిట్ చేస్తున్నారు. ఎప్పుడెప్పుడు బొమ్మ పడుతుందా.. చూసేద్దామని అని ఉవ్విళ్లూరుతున్నారు. మరోసారి పుష్పరాజ్ స్వాగ్ ను ఎంజాయ్ చేయడానికి సిద్ధమవుతున్నారు. అదే సమయంలో సినిమాకు సంబంధించిన ఏ చిన్న వార్త అయినా నెట్టింట తెగ వైరల్ అవుతోంది.పుష్ప-1లో యాంకర్ కమ్ నటి అనసూయ భరద్వాజ్ యాక్ట్ చేసిన విషయం తెలిసిందే. మాస్ నెగిటివ్ రోల్ లో దాక్షాయణిగా ఓ రేంజ్ లో మెప్పించారు. ఇప్పుడు సీక్వెల్ లో కూడా నటిస్తున్నారు. ఫుల్ లెంగ్త్ రోల్ చేస్తున్నట్లు తెలుస్తోంది. తాజాగా రియాలిటీ షో బిగ్ బాస్ సీజన్-8 దీపావళి స్పెషల్ ఎపిసోడ్ కు గెస్ట్ గా వచ్చారు. ఆ సమయంలో పుష్ప-2 గురించి హోస్ట్ నాగార్జున ప్రస్తావించారు. దీంతో పలు ఇంట్రెస్టింగ్ విషయాలు చెప్పి సినిమాపై మరింత హైప్ క్రియేట్ చేశారు.పుష్ప 2 మూవీలో 10 నిమిషాలకు ఓ హై ఇచ్చే మూవ్ మెంట్ ఉంటుందని అనసూయ చెప్పారు. మూవీలో 10 నిమిషాల తర్వాత క్లైమాక్స్ లా ఉంది.. అదేంటి అనిపిస్తుంది.. కానీ అలా ఉండదని తెలిపారు. ఫస్ట్ పార్ట్ దాదాపు ఇంట్రడక్షన్ అని పేర్కొన్నారు. అసలు కథ సీక్వెల్ లోనే ఉంటుందని వెల్లడించారు. మరింత డెప్త్ గా పుష్ప 2- ది రూల్ ఉంటుందని అన్నారు. ప్రస్తుతం అనసూయ చేసిన కామెంట్లు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.దీంతో డైరెక్టర్ సుకుమార్.. పెద్ద ప్లానే వేసినట్లు ఉన్నారని నెటిజన్లు చెబుతున్నారు. సినిమాపై అంచనాలు పెరుగుతూనే ఉన్నాయని కామెంట్లు పెడుతున్నారు. ఇక.. పుష్ప-2 షూటింగ్ చివరి దశకు వచ్చేసింది. మరికొద్ది రోజుల్లో పూర్తవ్వనున్నట్లు తెలుస్తోంది. ఐటెం సాంగ్ మాత్రమే పెండింగ్ ఉందని రీసెంట్ గా మేకర్స్ తెలిపారు. ఓ వైపు షూటింగ్ ను పూర్తి చేస్తూనే.. మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్ పనులను కంప్లీట్ చేస్తున్నారు మేకర్స్. మరికొద్ది రోజుల్లో ఫస్ట్ కాపీని సిద్ధం చేయనున్నారు.ఆ తర్వాత సినిమాపై పాన్ ఇండియా లెవెల్ లో ఉన్న హైప్ ను దృష్టిలో పెట్టుకుని.. మేకర్స్ భారీగా ప్రమోషన్స్ ప్లాన్ చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఐదు రాష్ట్రాల్లో భారీ ఈవెంట్లు ఏర్పాటు చేయనున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. అన్ని భాషలకు అనుగుణంగా వివిధ రాష్ట్రాలకు వెళ్లి సందడి చేయనున్నారట. షూటింగ్ కంప్లీట్ అవ్వడమే లేట్.. ప్రమోషనల్ టూర్ కు మొదలు పెట్టనున్నారని సమాచారం. మరి పుష్ప-2 మూవీ ఎలాంటి సంచలనం సృష్టిస్తుందో వేచి చూడాలి.

రాయల్ సినిమా

# వెంకీ మూవీ టైటిల్.. అనిల్ రావిపూడి ఆలోచన అదా?



టాలీవుడ్ సీనియర్ హీరో విక్టరీ వెంకటేష్, స్టార్ డైరెక్టర్ అనిల్ రావిపూడి కాంబోలో ఇప్పుడు ఓ మూవీ తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే వీరిద్దరూ కలిసి వర్క్ చేసిన సినిమాలు ఎఫ్-2, ఎఫ్-3 మంచి హిట్స్ అయ్యాయి. దీంతో వెంకీ-అనిల్ కాంబోలో మరో ప్రాజెక్ట్ వస్తుందని అనౌన్స్మెంట్ వచ్చాక సినీ ప్రియులు మంచి అంచనాలు పెట్టుకున్నారు. మరోసారి వారి కలయికతో ఆడియన్స్ కు కావాల్సినంత ఎంటర్టైన్మెంట్ అందనుందని అంతా ఫిక్సయిపోయారు!శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై దిల్ రాజు నిర్మిస్తున్న ఆ సినిమాలో మీనాక్షీ చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇప్పటికే మేకర్స్ ఆ విషయాన్ని అనౌన్స్ చేయగా.. విడుదల చేసిన గ్లింప్స్ లో ఇద్దరూ వెంకీ సరసన కనిపించారు. అందులో ఒకరు వెంకటేష్ భార్యగా.. మరొకరు ప్రియురాలిగా నటిస్తున్నట్లు తెలుస్తోంది. అలా ఫ్యామిలీతోపాటు కామెడీ, సస్పెన్స్ జోనర్ లో అనిల్ రావిపూడి సినిమాను తెరకెక్కిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది.అయితే ఈ సినిమా సంక్రాంతికి రిలీజ్ చేస్తామని మేకర్స్ ఎప్పుడో ప్రకటించినా.. ఆ తర్వాత ఎలాంటి చప్పుడు చేయలేదు. దీంతో పోస్ట్ పోన్ అవుతుందని అంతా అనుకున్నారు. ఇంతలో నిన్న వెంకటేష్.. డబ్బింగ్ చెబుతున్న గ్లింప్స్ ను పోస్ట్ చేసి.. సంక్రాంతికి కలుద్దాం అని క్యాప్షన్ ఇచ్చారు. దీంతో పొంగల్ కు వెంకీ మామ సందడి చేయనుండడం ఫిక్సే అన్నమాట. అదే సమయంలో మూవీకి సంక్రాంతికి వస్తున్నాం అనే టైటిల్ ను ఫిక్స్ చేసినట్లు ఎప్పటి నుంచో వార్తలు వస్తున్నాయి.కానీ ఇప్పుడు మరో రెండు టైటిళ్లను కూడా పరిశీలిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే దిల్ రాజు.. సంక్రాంతికి వస్తున్నాంతో పాటు ఇంట్లో ఇల్లాలు- పోలీస్ స్టేషన్ లో ప్రియురాలు, ఇక్కడ ఇల్లాలు.. అక్కడ ప్రియురాలు టైటిళ్లను ఫిల్మ్ ఛాంబర్ లో రిజిస్టర్ చేయించారట. అది కాకుండా అనిల్, వెంకీ మూవీ కథ అంతా.. భార్య, ప్రేయసి చుట్టూ తిరుగుతోంది. దీంతో ఆ రెండింట్లో ఒక టైటిల్ పెట్టాలని మేకర్స్ అనుకుంటున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.దీపావళి స్పెషల్ గా టైటిల్ ను ప్రకటించాలని మేకర్స్ ఫిక్స్ అయ్యారని, అందుకోసం ఇప్పుడు చర్చల్లో ఉన్నారని సమాచారం. అయితే దివంగత దర్శకుడు ఈవీవీ సత్యనారాయణ పెట్టే టైటిల్స్ ఎంత వెరైటీగా ఉంటాయో అందరికీ తెలిసిందే. ఏవండీ ఆవిడ వచ్చింది, ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు అంటూ తన మార్క్ చూపిస్తూ పెట్టేవారు. ఇప్పుడు రావిపూడి కూడా ఆయన స్టైల్ లోనే వెంకీ మూవీకి టైటిల్ ను పెడుతున్నారని, దిల్ రాజు గ్రీన్ సిగ్నల్ ఇస్తే అనౌన్స్ చేస్తారని వినికిడి.

# పింక్ లెహంగాలో తమన్నా గ్లామర్ మంత్రం

పింక్ కలర్ లెహంగాలో తమన్నా గ్లామర్ ఫుల్ లుక్ లో కనువిందు చేసింది. ప్రముఖ డిజైనర్లు అబూ జానీ-సందీప్ ఖోస్లా డిజైన్ చేసిన ఈ కాస్ట్యూమ్ లో ఆమె మరింత మెరుస్తోంది. దీపావళి కానుకగా తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ పిక్స్ షేర్ చేసిన తమన్నా, అభిమానుల కోసం ఒక ప్రత్యేకమైన 'ఫుల్‌ఝూది' అని క్యాప్షన్ తో పేర్కొంది. పింక్ చీర, బ్లౌజ్ లో తమన్నా ఆకర్షణీయమైన సొగసుతో యువతరాన్ని మంత్ర ముగ్ధుల్ని చేసింది.తమన్నా కెరీర్ విషయానికొస్తే, ఆమె తన సినీ ప్రస్థానాన్ని 2005లో 'చాంద్ సా రోషన్ చెహ్రా' అనే బాలీవుడ్ చిత్రంతో ప్రారంభించింది. తెలుగులో 'శ్రీ' చిత్రంతో ఆమె టాలీవుడ్ లోకి అడుగుపెట్టింది. కానీ ఆమెకు పెద్ద గుర్తింపు వచ్చిన చిత్రం 'హ్యాపీ డేస్'. అప్పటి నుంచి తమన్నా టాలీవుడ్, కోలీవుడ్ సినిమాల్లో తనదైన శైలిలో నటిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. '100% లవ్', 'బాహుబలి', 'ఎఫ్2', 'సైరా' వంటి సూపర్‌హిట్ చిత్రాల్లో నటించి ప్రేక్షకులకు చేరువైంది.తాజాగా ఈ ఫోటో షూట్ లో తమన్నా తన అప్‌డేట్‌లను అభిమానులతో పంచుకుంటూ, తన డిజైనర్ దుస్తుల్లో ప్రత్యేక ఆకర్షణను ప్రదర్శిస్తోంది. ఈ ఫోటోలలో ఆమె తన అందాన్ని మాత్రమే కాకుండా, తనలోని నమ్మకాన్ని కూడా ప్రతిబింబిస్తోంది. సాంప్రదాయ, ఆధునికత మేళవింపుతో అభిమానుల మనసులు దోచుకుంటున్న ఈ లుక్ లో తమన్నా డీప్ పింక్ డ్రెస్సులో యాక్సెసరీస్ తో కలిసి మరింత ఆకర్షణీయంగా కనిపిస్తోంది.ప్రస్తుతం తమన్నా పలు ప్రాజెక్టులలో బిజీగా ఉంది. వెబ్ సిరీస్, పాన్ ఇండియా సినిమాల తో పాటు ఆమెకు బ్లాక్ బస్టర్ హిట్స్ కూడా లభించాయి. ఇటీవల తమన్నా స్పెషల్ సాంగ్స్ తో కూడా ఆకట్టుకుంటోంది. స్త్రీ 2లో కూడా ఒక సాంగ్ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఓదెలా 2 సినిమాలో అఘోరా పాత్రలో నటిస్తోంది. ఇక ఆమెలేటెస్ట్ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటంతో అభిమానులు లైక్స్, కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com